THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిప్రతి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

జకార్తాకు భారత ప్రతినిధిగా శ్రీ సి. సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

బాండుంగ్‌లో జరిగిన తొలి ఆఫ్రేషియా సమావేశపు 10వ వార్షికోత్సవం వచ్చే వారం ఇండోనీషియాలో జరుగనున్న సందర్భంగా హాజరయ్యేందుకు భారత ప్రతినిధివర్గ నాయకుడుగా కేంద్రాహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెళ్తారు. ప్రతినిధివర్గంలో జకార్తాలోని భారతరాయబారి శ్రీ ఎన్. రత్నం, విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ బహదూర్ సింగ్‌లు సభ్యులు.

ఈఉత్సవాలు ఏప్రిల్ 19నుండి వారం దినాలు సాగుతాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యం అక్కడినుండే జకార్తా వెళ్తారు.

సంపుటి 18 సంచిక 98 • హైదరాబాద్ 1965 ఏప్రిల్, 15 గురువారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

కంజరకోట ప్రాంతం తమదే కాబట్టి పాకిస్థాన్ వైదొలగదట

వైదొలగడమే షరతు అయ్యేట్లయితే చర్చలకే నిరాకరణ

పాక్ వైఖరిపై అత్యవసర పరిశీలన: నేడే పార్లమెంటులో స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 14

కచ్-సింధు సరిహద్దులలో కంజరకోట ప్రాంతం నుండి పాకిస్తానీ చౌకీని ఖాళీచేయాలన్న షరతుపై చర్చలకు పాకిస్థాన్ ప్రభుత్వం తన నిరాకరణను తెలియబరిచింది. చర్చకు పాకిస్థాన్ వైముఖ్యాన్నిగురించి ఈసాయంత్రం కేంద్ర మంత్రిమండలి అత్యవసర పరిస్థితి సమితిలో పరిశీలన జరిగింది.

గుజరాత్‌లో పాకిస్థాన్ ఆగడం వ్యవహారంపై ఉభయ ప్రభుత్వాల చర్చల అవకాశాలను గురించి రేపు పార్లమెంటులో ప్రకటన జరుగుతుంది. కంజరకోట ప్రాంతంనుండి పాకిస్థాన్ దళాలు వైదొలిగితేనే చర్చలు సాధ్యపడతాయన్న భారత ప్రధాని ప్రకటనపై పాకిస్థాన్ అభిప్రాయాలు ఈవేళ పాక్ హైకమీషనర్ ద్వారా విదేశాంగ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝూకు తెలుపబడ్డాయి. కంజరకోట ప్రాంతం తమదే కాబట్టి పాకిస్థాన్ వైదొలగేమాటే లేదని పాకిస్థాన్ జవాబిచ్చిందని తెలుస్తున్నది. పాకిస్థాన్ దళాలు వైదొలగడమే చర్చలకు షరతు అయ్యేట్లయితే చర్చలే సంభవించవని పాకిస్థాన్ తెలియజేసిందట.

పాక్ హైకమిషనర్, భారత విదేశాంగ కార్యదర్శుల సమావేశంగురించి అధికారపూర్వకమైన వ్యాఖ్యానంగాని అభిప్రాయంగాని ఏమీ తెలియరాలేదు.

కచ్-సింధు సరిహద్దుల్లో నేడు కూడా ప్రశాంతంగానే గడిచినట్లు తెలుస్తున్నది.

కంజరకోట ప్రాంతంలో పాకిస్థాన్ దురాక్రమణచర్యలు చైనా-పాకిస్థాన్ గూడుపుఠాణీకుట్రకు చిహ్నప్రాయమైనవని పేర్కొంటూ ఈ దురాక్రమణలో పాకిస్థాన్, అమెరికా సహకరించిన అయుధాల్ని వాడినందుకు భారత ప్రభుత్వం పంపిన నిరసన పత్రాన్ని నేడు వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయపు భారతమంత్రి శ్రీ పి. కె. పెనర్జీ అమెరికా విదేశాంగ శాఖకు అందజేశారు.

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నేడు ఢిల్లీ పౌరుల జాతీయ సమగ్రతా సమితి ఆధ్వర్యాన జైకిసాన్ ఉత్సవం, రుద్రజయంతి సందర్భంగా, జరుపబడిన హిందూముస్లిం సంయుక్త స్వాగత సభలో మాట్లాడుతూ సరిహద్దు వివాదాల పరిష్కారానికి పాకిస్థాన్‌తో చర్చలకు తాము సిద్ధమైనప్పటికీ బల ప్రయోగం జరిగేట్లయితే ఊరుకోనేది లేదని స్పష్టపరిచారు. కచ్-సింధు సరిహద్దుల్లో పాక్ కాల్పులకు ఆయన విచారం వ్యక్తపరచి పాకిస్థాన్ దురాక్రమణను ఉపసంహరించుకోవాలన్న న్యాయమైన సూచనలను ఆమోదించి యథాతథ స్థితి కల్పించాల్సిందిగా కోరారు. గుర్తులు స్థిరపరుపబడని సరిహద్దుల్లో గుర్తులకై ఉభయ ప్రభుత్వాల అధికారులూ కలిసి సంప్రదించుకోవచ్చునని కూడా ప్రధానిఅన్నారు. ఒకవంక చైనా, మరోవంక పాకిస్థాన్ భారతదేశంపైకి సైన్యాల్ని నడిపించ సిద్ధంగా ఉంటున్న ఈ తరుణములో దేశ సమైక్యతకు మించిన అవశ్యకత మరొకటి లేదని ప్రధాని శ్రీ శాస్త్రి ఉద్బోధించారు.

అస్సాంలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీలు

లక్షమంది వెళ్ళగొట్ట బడినారని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

అస్సాంలో పాకిస్తానీల అక్రమ ప్రవేశాన్ని అరికట్టేందుకై ఈసరిహద్దులో 2మైళ్లలోపువరకు కాపలాఏర్పాట్లు చేయుటకు సర్వేపని పూర్తిచేయబడినదని నేడు లోకసభలో హోం వ్యవహారాల మంత్రి శ్రీ జైసుఖలాల్ హాతీ తెలిపారు.

అస్సాం పాకిస్తాన్ సరిహద్దులో రెండుమైళ్ళ పొడవునా జనావాసాలు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన ఎంతవరకు అమలు పరచ బడిందని హోంశాఖవారు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ హాతీ సరిహద్దులో ఈరెండుమైళ్ళ పొడవునా ఎన్నికుటుంబాలు యితర ప్రాంతాలకు మార్చబడాల్సి ఉంటుందో ఇంకా తేల్చబడవలె నన్నారు. ఇప్పటివరకు అస్సాంలో అక్రమంగా ప్రవేశించిన లక్షమంది పాకిస్తానీలు వెళ్ళగొట్ట బడినారు.

కర్నూలులో జిల్లా ఉమ సమితి

కర్నూలు, ఏప్రిల్ 14

కర్నూలుజిల్లాలో ఉత్తమ పంచాయతీ సమితిగా దోణాచలం, ఉత్తమ గ్రామం అల్లూరు ఎన్నుకోబడినదని జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.

ప్రజలలో అసంతృప్తి పెరుగుతున్నది

దేశాయి ఉవాచ

హరిద్వార్, ఏప్రిల్ 14

మన ముందున్న సమస్యల ధైర్యముగా ఎదుర్కొనాలని కేంద్రప్రభుత్వ మాజీఆర్థికమంత్రి శ్రీమురార్జీదేశాయి యిక్కడ పేర్కొన్నారు.

ప్రజలలో అసంతృప్తి తీవ్రముగా పెరిగిపోతున్నది. అవినీతి కూడా హెచ్చుగా ఉన్నది, దేశంలో ఏకత్వ భావం కల్పించడం లేదని వీరన్నారు. అందువల్ల ప్రజలు ఐక్యముగా కృషి చేయాలని దేశాయి అన్నారు.

కర్నూలులో ఆరోగ్య దినోత్సవాలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

కర్నూల్, ఏప్రిల్ 14

కర్నూల్ జిల్లా వైద్యశాఖాధికారి ఆధ్వర్యాన ఇటీవల ఇక్కడ స్థానికపుర పాలక సంఘ హైస్కూలులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ జి ఆర్. నాయర్ అధ్యక్షతన జరిగింది.

మళూచి; మరియితర అంటు వ్యాధుల నిర్మూలన విషయములో ప్రజలు ఆరోగ్య నిబంధితో సహకరించాలని పలువురు కోరారు. మళూచికి మందులేదు; అయితే మళూచి వ్యాధిలాకుండా టీకాలు వేయించుకొనేందుకు కేంద్రప్రభుత్వం 1962లో దాదాపు రు. 685 లక్షల వ్యయంలో మళూచి నిర్మూలనా పథకమును ప్రవేశపెట్ట బడినదని తెల్పినారు.

సి కిం ప్రదాదు సెంట్రల్ జైలుకు శ్రీ సాంబ మూర్తి బదిలి

హైదరాబాదు, ఏప్రిల్ 14

అతివాదకమ్యూనిస్టు నాయకులయిన శ్రీ యస్. సాంబమూర్తి రాజమండ్రిజైలునుండి సికింద్రాబాదు సెంట్రల్ జైలుకి బదిలీ చేయబడ్డారు.

ప్రభుత్వం పెకింగ్‌భక్తులను అరెస్టు చేసినపుడు వీరిని కూడా నిర్బంధించింది.

అవినీతి విచారణలకు స్వతంత్ర సంఘం --ప్రధాని సుముఖత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

రాజకీయ నాయకులపై వచ్చే అవినీతి ఆరోపణల కేసుల్ని విచారించేందుకు స్వతంత్రులైన అనధికార వ్యక్తుల సంఘాన్ని నియమించాలన్న సూచనపట్ల తాను సుముఖత చూపడానికి ఇష్టపడుతున్నాననీ అయినా ఇంకా ఎట్టి నిర్ణయానికీ రాలేదనీ పైపెచ్చు రాజకీయ స్థాయిలో ఇటువంటి విచారణా సంఘము అవశ్యకత ఉన్నట్లు తోచవనీ నేడు ప్రధాని శ్రీ శాస్త్రి అభిప్రాయము వెల్లడించారు.

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గము సంతానం కమిటీ నివేదికపై పరిశీలన ముగించింది. స్వతంత్ర అనధికార వ్యక్తులతో విచారణా సంఘము ఏర్పాటు గురించి అభిప్రాయ భేదాలు వ్యక్తపరుపబడ్డాయి. కిందటిసారి కార్యవర్గము సమావేశమైనప్పుడు స్వతంత్రవ్యక్తుల విచారణా సంఘము ఏర్పాటును శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రతిపాదించారు. కాంగ్రెసు వాదులపై అవినీతి కేసుల్ని పార్టీ స్థాయిలోనే విచారించాలనీ ఆరోపణలు నిజమయినప్పుడు మంత్రుల్ని కూడా రాజీనామా ఇవ్వాల్సిందిగా పార్టీ ఆదేశించవచ్చుననీ డా॥ రామ్ సుభాగ్ సింగ్ అనగా ముమ్మందు ఏదైనా రాష్ట్రములో కాంగ్రెసేతర ప్రభుత్వము ఏర్పడి అపార్టీ వాదులపై విచారణ జరపాల్సివస్తే ఏం చేయాలని మరికొందరు సవాలు చేశారు.

శ్రీ ఎం. సి. చాగ్లా ప్రసంగిస్తూ కంట్రోలర్, ఆడిటర్ జనరల్ వలెనే ఇటువంటి విచారణలకు ఒక కమీషనరును నియమించి ఆతడు పార్లమెంటుకు బాధ్యుడై ఉండేట్లు మ్యాజీలాండ్ పద్ధతిని మనముకూడా అనుసరించ వచ్చునని సూచించారు. పార్లమెంటు సభ్యులు మాత్రమే ముఖ్యమంత్రి ద్వారా చర్యకు ప్రయత్నించి సంతృప్తికరచర్య సాధ్యం కానప్పుడు స్వతంత్ర సంఘానికి నివేదించాలనీ ఆ సంఘము తగు చర్యను పార్లమెంటుకు సిఫారసు చేస్తుందనీ ఆయన ప్రతిపాదించారు. ముఖ్యమంత్రిపై ఆరోపణలువస్తే ఏం చేయాలని ఇందుపై కొందరు ప్రశ్నించారు.

అంతిమ నిర్ణయాధికారముచివరకు ప్రధాని శ్రీ శాస్త్రికి వదలబడింది. సంస్థాగతమైన ఫిరాదుల్ని పార్టీ విచారించవచ్చుగాని ప్రభుత్వ పైళ్ళు పరిశీలించి పరిష్కారాలు చేయవలసి వచ్చేట్లయితే పైళ్ళను పార్టీకి అప్పగించడము ఏ ప్రభుత్వమూ అంగీకరించజాలదని ప్రధాని అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది.

ఉథాంటు-విల్సన్ చర్చలు

వీట్నాం సమస్యపై నేడే జాన్సన్‌తో కూడా బ్రిటిషు ప్రధాని మంతనాలు

న్యూయార్క్, ఏప్రిల్ 14

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు విల్సన్, ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంటులు నేడిక్కడ ఉత్తర వీట్నాం. తరికర ప్రపంచ సమస్యలపై సమాలోచనలు జరిపారు. గత అక్టోబరులో విల్సన్ ప్రధానిత్వం స్వీకరించిన తరువాత ఇరువురూ కలువడం ఇదే ప్రథమం.

విల్సన్ రేపు వాషింగ్టన్ వెళ్ళి రాజకీయ సంక్షోభాలను గురించి ప్రెసిడెంట్ జాన్సన్‌తో మంతనాలు జరుపుతారు. విల్సన్, ఉథాంటులు కలిసి చైనా. ఉత్తరవీట్నాం. అమెరికాలను పరిష్కార సంప్రదింపులకై సమావేశపరచాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

జిల్లాపరిషత్తుల అభివృద్ధి కార్యక్రమాలు

(గోలకొండపత్రిక విలేఖరి)

కర్నూల్, ఏప్రిల్ 14

జిల్లాపరిషత్ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా సకాలంలో జరుగుటకొరకు అధికారులు, అనధికారులు కలసి పరిషత్ కార్యక్రమాలకునంపూర్ణ సహకారమిచ్చేందుకు కావలసిన విషయాలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్యలతోకలిసి సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నామని కర్నూలు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి మొన్న శ్రీశైలంలో తెలియజేశారు. శ్రీశైలంలో జరిగిన సమావేశానికి శ్రీ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి (నెల్లూరుజిల్లా పరిషత్తు అధ్యక్షుడు) కె. చొక్కారావు (కరీంనగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు) ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శీలంసిద్ధారెడ్డి సమితి అధ్యక్షులు శ్రీ బి తిమ్మారెడ్డి, బి ఎస్. రామకృష్ణారెడ్డి, సి. వెంగయ్య, గోపాలరెడ్డి పాల్గొన్నారు.

రాళ్లబండి సుబ్బారావు చారిత్రక ప్రదర్శనశాల

రాష్ట్ర ప్రభుత్వానికి స్వాధీనం చేయడానికి నిర్ణయం

రాజమండ్రి, ఏప్రిల్ 14

ఆంధ్ర చారిత్రక పరిశోధన మండలి కార్యనిర్వాహకుడున్న "రాళ్ళబండి సుబ్బారావు చారిత్రక ప్రదర్శనశాల"ను రాష్ట్ర ప్రభుత్వానికి స్వాధీనపరచడానికి నిర్ణయించబడింది.

పేరుమార్చరాదనీ పరిశోధక మండలివారికిగల 5 వేల రూపాయల ఋణాన్ని ప్రభుత్వం తెల్లించివేయాలనే ఇందుకు షరతులు విధించబడ్డాయి.

జపాన్ ప్రధాని మధ్యవర్తిత్వం

ఇండోనీషియా అధ్యక్షునికోరిక

సింగపూర్, ఏప్రిల్ 14

నాల్గురాజ్యాల ఆఫ్రేషియా రాజీ సమితి ఏర్పాటుచేయడంద్వారా మలేషియాతో సంభవించిన వివాదము పరిష్కారానికి మధ్యవర్తిత్వం నెరపనలసిందిగా ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో నేడు జపాన్ ప్రధాని ఇసాకుసాటోను కోరాడు. జపాన్ ప్రధాని పనుపై శాంతిసంప్రదింపుల అవకాశాలను పరిశీలించి వస్తున్న జపాన్ అధికారపక్ష లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ ఉపాధ్యక్షుడు కవామిమా నేడు ఈ విషయము ప్రకటించాడు.

హిందూపూర్‌లో ముక్కోణపు పోటీ

హైదరాబాద్, ఏప్రిల్ 14

అనంతపురం జిల్లా హిందూపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి మే 2 వ తేదీన జరుగనున్న ఉపఎన్నికలో పోటీకి ముగ్గురు అభ్యర్థులు స్థిరమయ్యారు. వారు: శ్రీ కల్లూరి సుబ్బారావు (కాం), శ్రీ హెచ్. శివన్న, శ్రీ రాజరత్నం (స్వతంత్రులు).

నేత పరిశ్రమకు సర్వసహాయం

ఎగుమతుల అభివృద్ధి ధ్యేయ సాధనకు ప్రభుత్వం కల్పించగలదని శ్రీ షా ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 14

1965-66 సంవత్సరంలో 25 కోట్ల రూపాయల మేరకు చేనేత వస్త్రాన్ని ఎగుమతిచేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు వాణిజ్యశాఖామంత్రి శ్రీ మనూభాయ్‌షా తెలియజేశారు. గత సంవత్సరం మనదేశమునుండి 15 కోట్ల రూపాయల విలువగల వస్త్రం విదేశాలకు ఎగుమతి చేయబడినది.

ఈ ధ్యేయసాధనకుగాను చేనేత ఎగుమతుల అభివృద్ధి మండలిద్వారా ఆయా సంస్థలకు తగినంత సహాయం చేయబడుతుందని అయితే, ఈ సంస్థ మే 4వ తేదీనుండి తన పనిని ప్రారంభించగలదని శ్రీ మనూభాయ్‌షా అన్నారు.

ఇక్కడ చేనేత ప్రదర్శన మైదానాలలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ చేనేత ధనసహాయమే కాకచేనేత వస్త్రాలలో ఆకర్షణను పెంచేందుకు అందముగా తయారు చేసేందుకు అవసరమైన రంగులు మొదలగునవి కూడా వివిధరాష్ట్రాలలో టెక్స్‌టయిల్ కమిషనరుద్వారా అవసరమైనవారికి సరఫరా చేయటం జరుగుతుందని శ్రీ షా తెలియజేశారు.

చేనేత పని వారి ప్రతినిధి వర్గాలను ఆస్ట్రేలియా, మలేసియా, ఆఫ్రికా. అమెరికా, లాటిన్ అమెరికా, బ్రిటన్, పాశ్చాత్య యూరపు దేశాలకు పంపించాలని కూడ ప్రభుత్వము యోచిస్తున్నదని కూడా శ్రీమనూభాయ్‌షా తెలిపారు. కానీ "మన సమస్యలన్నీ విదేశదూరక ద్రవ్యం తగినంత లేకపోవడము వల్లనే" నని శ్రీషా వివరించారు. ఈ బృందాలు ఆయా దేశంలో అనుభవం గడించి రాగలరని ఆశించటము జరుగుతున్నది.

డెర్జిడ్జిల్లకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రుల పేర్లు

కాకినాడ రేవులో పని ప్రారంభం

కాకినాడ, ఏప్రిల్ 14

కాకినాడ రేవులో పూడికతీయడానికయి రష్యా నుండి తెప్పించబడిన మూడు డ్రెడ్జర్లు గత ఆదివారంనుండి పని ప్రారంభించాయి. రాష్ట్ర పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి డ్రెడ్జర్లకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ డ్రెడ్జర్లు మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ రేవుల్లో వాడుతారు. వీటికయిన ఖర్చు 28 లక్షలు.

ఈ డ్రెడ్జర్లకు ప్రకాశం, గోపాలరెడ్డి, సంజీవరెడ్డి పేర్లుపెట్టిమంత్రి ఎ.సి. ప్రారంభోత్సవం జరిపారు. వాళ్లో డ్రెడ్జర్‌కు సంజీవయ్య పేరుంచాలని ఆయన సూచించారు.

పోర్టు ఆఫీసర్ శ్రీ సత్యానందం స్వాగతము చెప్పారు.

భారత రాష్ట్రపతికి బ్రిటిష్ రాణి విందు

లండన్, ఏప్రిల్ 14

భారతరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ఆయన కుమారుడు డా॥ ఎస్. గోపాలులకు ఈవేళ విండ్సర్ రాజప్రాసాదములో బ్రిటన్ రాణి ఎలిజబెత్, ఎడింబరో ప్రభువులు విందు కావించారు,

నాగరాష్ట్రంలో విమానంకూలి 9మంది సైనికాధికారులమృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

సైనికాధికారులు, మరికొందరు సైనిక ముఖ్యులు మొత్తము 9 మంది గల భారత విమాన దళపు విమానము ఒకటి నిన్న నాగ రాష్ట్రములో కూలిపోయినటు నేడు లోకసభలో డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ డి.ఎస్. రాజు ప్రకటించారు.

'కత్తి శాఖ' అంటూ ఒకటి లేదని ఆహారమంత్రి ఛలోక్తిగా అన్నారు, వందలకొలదిగావున్న ఎరువుల గోదాములలో ఎక్కడోఒకచోట కత్తి జరిగితే మొత్తం ఎరువుల పంపిణీ విధానాన్నే విమర్శించగూడదని, కత్తి-అవినీతిని తొలగించడానికే ఎరువుల పంపిణీని ఆయాప్రాంతాల సహకార సంఘాలకు అప్పజెప్పామని ఆయన వాదించారు.

ఎ.పి.సి.సి అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డికి వ్యవసాయ శాఖపై ఎలాంటి ఫిర్యాదులున్నా తమనుకలుసుకోవలసి వుండవలసిందని-తాను అలాగే కలుసుకొనేవాడినని, కాని ప్రస్తుతం అలా జరగనందువల్ల ఈవిషయాన్ని మీ నిర్ణయానికే వదిలివేస్తున్నానని మంత్రి పత్రికలవారితో అన్నారు.

పశు గ్రాసంగోసం ఉచిత రవాణా సౌకర్యం కల్పించే అంశం ఆచరణ యోగ్యం కాదని: వన్నె తీసుకొని రావడానికోసం బియ్యంలో రెండు శాతం ఇతర వస్తువులని కలిపేందుకు ఆహార కార్పొరేషన్ అనుమతించిందని శ్రీ జలరామిరెడ్డి అన్నారు.

ఆదాయంలో తిరుపతి దేవునికి ప్రథమస్థానం

తరువాతి స్థానం శ్రీశైల మల్లికార్జునస్వామికి

హైదరాబాద్, ఏప్రిల్ 14

గడచిన మార్చిమాసంలో తిరుమలై తిరుపతిదేవస్థానం ఆదాయం 21లక్షలు ఉన్నదనీ ఖర్చు 18లక్షలున్నదనీ నేడు రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ జి. నారాయణచెట్టి వెల్లడించారు.

ఆయన ఇతర ప్రముఖ దేవస్థానాల ఆదాయాల్ని కూడా ఇలా తెలియజేశారు:

సింహాచలం-1.7 లక్షలు, అన్నవరం-1.26 లక్షలు, భద్రాచలం-16 వేలు, విజయవాడకనకదుర్గాలయం-42వేలు, శ్రీశైలం-2.24 లక్షలు.

విమానము కూలిన ప్రదేశాన్నికనుగొని అక్కడికి వెళ్ళిన సహాయకదళాలవారికి ఆరుశవాలు దొరికాయి.

మొకోక్ చుంగ్ ప్రాంతములో పల్లయిలు జారవిడుస్తున్న పనిమీద ఉన్న ఈ విమానము తుఫానులో చిక్కుకున్నదట. ప్రమాద స్థలములో విచారణ ప్రారంభించబడుతున్నట్లు కూడా డిప్యూటీ మంత్రి తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల సహాయము, ఆర్థిక సహాయ మూ లభింపజేయబడుతుందన్నారు.

విమానము విధ్వంస చర్యవల్లకూలిపోయిందేమో దర్యాప్తు చేయించాలని ప్రొ॥ డి. సి. శర్మ కోరారు.

ప్రమాదానికి గురైన విమానంలో ప్రయాణము చేసిన వారు వీరు:

ఫ్లయింగ్ ఆఫీసర్ కె. కన్నన్, పైలట్ ఆఫీసర్ ఎస్. భార్గవ, ఫ్లయింగ్ ఆఫీసర్ కె. బి. శర్మ, ఫ్లయింగ్ ఆఫీసర్ బి. ఎస్. ధలివాల్, లెఫ్టినెంట్ నాయక్ జి.ఎం. పాట్ని, సిపాయి కుందన్‌సింగు, సిపాయి రాంజీ, సిపాయి లేఖరాజ్, సిపాయి రాంగోవింద్.

సికింద్రాబాదు శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయ కమిటీ

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి అధ్యక్షుడుగా శ్రీయుతులు ఇ. వీరరాఘవన్, గోలి ఈశ్వరయ్య, ఎం. కె. రఘునాథచారి, బెల్దె జగదీశ్వరయ్య, వేణుగోపాలపిళ్ళెలుగా సికింద్రాదాదులోని శ్రీలక్ష్మీ నరసింహాస్వామి దేవాలయానికి కమిటీ ఏర్పాటుచేయబడింది. ఈ కమిటీ మూడేళ్లు అధికారములో ఉంటుందని కూడా శ్రీ నారాయణచెట్టి తెలిపారు.

ఈ దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మూడు నెలల క్రితము స్వాధీనపరుచుకుంది.

కర్నూలు జిల్లాలో ఉమ సమితి

కర్నూలు, ఏప్రిల్ 14

కర్నూలుజిల్లాలో ఉత్తమ పంచాయతీ సమితిగా దోణాచలం, ఉత్తమ గ్రామం అల్లూరు ఎన్నుకోబడినదని జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.

దేశపాలనమే కాంగ్రెస్ ప్రధానలక్ష్యం కాదు

సామాన్య ప్రజల సంక్షేమమేనని శ్రీమతి ఇందిరాగాంధి

జలంధర్, ఏప్రిల్ 14

కాంగ్రెస్ దేశ స్వాతంత్ర్యాన్ని సాధించినది దేశాన్ని కేవలం పాలించడానికి లేక ప్రజలపై అధికారాన్ని చెలాయించడానికి కాదని సామాన్య ప్రజల పరిస్థితుల బాగుచేయడానికని కేంద్రసమాచార ప్రసార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడ పేర్కొన్నారు. దేశం స్వాతంత్ర్యాన్ని పొందినతరువాత వివిధ వర్గాలు ప్రజలను భిన్న మార్గాలలోనికి లాగ ప్రయత్నిస్తున్నారు కాని కాంగ్రెస్ బలహీన ప్రజల అభ్యున్నతికి అవిధంగా సమాజాన్ని అభివృద్ధి పరచుటకు కృషిచేస్తున్నదని అన్నారు వీరు.

ఒక్క భారత దేశమేకాదు పెక్కు దేశాలు సోషలిజాన్ని ధ్యేయముగా పెట్టుకున్నాయి. మన నాయకులు గూడా దీన్నే సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని కృషి చేస్తున్నారు అని శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రభుత్వం పెద్ద పరిశ్రమల జాతీయం చేయదలపడంలేదని ప్రయివేటు విభాగము అభివృద్ధి చెందాలని కాంక్షిస్తున్నదని సమాచారశాఖ మంత్రిణి సూచించారు.

డా. జాకీర్ హుస్సేన్‌కు ప్రధాని అభినందనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

ఈదుస్ఖుహా పండుగ సందర్భంలో ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్‌ను కలుసుకొని తమ అభినందనలు తెలియజేశారు.

మలేషియా సైనికులకు శిక్షణ ఇవ్వడం స్నేహ విరుద చర్యట

భారత ప్రభుత్వానికి ఇండోనీషియాలోని కమ్యూనిస్టు సంస్థల నిరసన

జకార్తా, ఏప్రిల్ 14

మలేషియా సైనికులకు భారత ప్రభుత్వం ఉన్నత సైనిక శిక్షణ ఇవ్వడం ఇండోనీషియా ప్రజలపట్ల స్నేహ విరుద్ధ చర్యగా పరిగణింపబడుతుందనీ పైగా అది సామ్రాజ్యవాద వంతిరేక సూత్రానికి విరుద్ధమనీ జకార్తాలోని భారత రాయబార కార్యాలయానికి నాల్గు కేబుళ్ళు పంపబడ్డాయి.

ఈకేబుళ్లు పంపిన నాల్గు సంస్థలూ ఇండోనీషియాలో కమ్యూనిస్టు సారధ్యంలో నడుస్తున్న కార్మిక సంస్థ, యువజన సంస్థ, రైతుల సంస్థ, మహిళా సంస్థ.

సంక్షిప్త సమాచారం

ఆహార సమస్యపై పి.సి.సి. అధ్యక్షుని విమర్శ:

శ్రీ తిమ్మారెడ్డికి వాస్తవ విషయాలు తెలియవని శ్రీ బలరామరెడ్డి వ్యాఖ్య

హైదరాబాదు ఏప్రిల్ 14

రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని అదుపులోపడడానికి ప్రభుత్వం చేయదలచుకున్న రెండున్నర లక్షల టన్నుల బియ్యపు నిల్వలో ప్రస్తుతం ప్రభుత్వం 75 వేల టన్నుల బియ్యాన్ని ఖరీదు చేసిందని, గిడ్డంగి సౌకర్యాలు లభించగానే మిగతా బియ్యాన్ని కూడా కొనివేస్తామని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఈ సంవత్సరం ఎదున్నర లక్షల టన్నుల బియ్యాన్ని శుద్ధం సేకరించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని, ఇంతవరకు భారత ఆహార కార్పొరేషన్ మూడున్నరలక్షలటన్నులను సేకరించిందని మంత్రి చెప్పారు.

హైదరాబాద్ నగరానికిగాను 22 వేల టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం నిల్వచేసిందని, ఈనిల్వ వచ్చే రెండు నెలలవరకు సరిపోతుందని మంత్రి వెల్లడించారు.

ఆహార నాణ్యతను కాపాడే పనిని కేంద్రప్రభుత్వ శాఖాధికి తేటాయించామని, నగరంలో విని యోగదార్లకోసం ప్రస్తుతం సరిపోయేటన్ని గోధుమ నిల్వవుందని "సరఫరా యంత్రాంగం"లో ఎక్కడో లోపం వుండడంవల్ల ఆహార సరఫరా సక్రమంగా కొనసాగడంలేదని మంత్రి అన్నారు.

కేంద్రం నుండి అదనముగా 750 టన్నుల చక్కెర రాష్ట్రానికి వచ్చింది. ఇకనగరంలో చక్కెర కొరత అనే ఫిర్యాదు వుండకూడదని వారు తెప్పారు.

ఎ.పి.సి.సి.అధ్యక్షులు శ్రీ పి.తిమ్మారెడ్డి నిన్న రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆహార విధానాన్ని విమర్శించినట్టు పత్రికలో వచ్చినవార్తలను మంత్రి దృష్టికి తేగా ఎ.పి.సి.సి. నుండి తమకుఆహార విధానంగురించి ఎలాంటి సూచనలురాలేదనితెలుపుతూఇలాఅన్నారు-"రాష్ట్రంలోజరిగిన ఎరువులవంపకం అంశాల గురించి, వ్యవసాయ అభివృద్ధి గురించి ఎ.పి.సి.సి. అధ్యక్షులకు ఏమీ తెలియదు" అన్నారు.

రాష్ట్రప్రభుత్వం సరఫరాచేసిన ఎరువుల్లో కత్తి లేదని, ప్రభుత్వ శాఖలలో

మద్రాసులో దంత వైద్య పరిశోధనలు

మద్రాస్, ఏప్రిల్ 14

మద్రాసులో ఒక దంతవైద్య పరిశోధన పథకాన్ని అమెరికన్ నిపుణులు మూడువారాలుగాఉండి పరిశీలిస్తున్నారు. వీరు దీనిని రూపొందించటములో తోడ్పడుతున్నారు. యిక్కడ జరిగే దంతవైద్య పరిశోధనలు అనేక దంత వ్యాధుల చికిత్స నిర్మూలనకు తోడ్పడగలవు.

మద్రాసు వైద్యకళాశాలలో ప్రొ॥ డి.సి. మిగ్లాని ఆధ్వర్యాన దంతవైద్య శాఖలో ఈ పథకాన్ని రూపొందిస్తున్నారు. పంటిమీద,చిగుళ్లమీద ఏర్పడే గార (కాల్కులస్) గురించి వీరు పరిశీలిస్తారు. దంత వ్యాధులలో చాలవాటికి ఇదే కారణం. అయిదేళ్ళు జరిగే ఈ పరిశోధన పథకానికి అమెరికా ప్రభుత్వం తన పి.ఎల్. 480 నిధులనుంచి ధన సహాయం ఇస్తున్నది.

ఈ మద్రాసు పథకాన్ని గురించి డా॥ మిగ్లానీ చెబుతూ ఇండియా జనాభాలో 94-98 శాతం మందికి చిగుళ్ళ వ్యాధి వస్తున్నదనీ వీటికి ఒక ముఖ్య కారణం నోటిలోచేరే పాచి అనీ చెప్పారు. ఇది ఏర్పడటానికి కారణాలు తెలుసుకొని అట్లా ఏర్పడకుండా నివారించే గట్టి మార్గాలను కనిపెట్టటం ఈ పరిశోధనల లక్ష్యమన్నారాయన.

ఈ పరిశోధన పథకం మొదటి సంవత్సరములో (1963 జులైలో యిది ప్రారంభించారు) 18,000 మంది ఫ్యాక్టరీ కార్మికులను, విద్యార్థులను వీరు పరిశీలించారు. అప్పుడు వీరు తుచ్ఛముగా జరిపిన పరీక్ష ఆధారంగా 600 మంది చొప్పున రెండు రకాల వారిని వీరు ఎంచుకొన్నారు. వీరిలో ఒక వర్గంవారి నోటిలో పాచి ఎక్కువగా ఏర్పడుతుంది. మరొక వర్గము వారికి తక్కువగా ఏర్పడుతుంది. వీరికి ప్రతి ఆరునెలల కొకసారి పళ్ళు శుభ్రపరచి ప్రతి మూడునెలల కొకసారి ఈ పాచి ఎలా ఏర్పడేదీ పరిశీలన జరుపుతున్నారు. వీరు రోజుతినే తినుబండారాలనూ, పళ్ళుదోము అలవాట్లను కూడా పరిశీలిస్తున్నారు. వీటినిబట్టి ఈ పాచి ఏర్పడడానికిగాని ఏర్పడకుండా ఉండటానికిగాని కారణాలు ఏమిటో తెలుసుకొనే దృష్టితో ఈ పరిశీలన జరుగుతున్నది.

విజయవాడ-హైద్రాబాద్ రైలు వేళల మార్పు

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కమిటీ నిరసన

ఖమ్మం, ఏప్రిల్ 14

విజయవాడనుండి హైద్రాబాద్‌కు వెళ్ళే 888 అప్ ప్యాసింజర్ పూర్వపు (మార్చి 31 నాటి) సమయాలలోనే నడపాలని రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేస్తూ ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానాన్ని ఆమోదించినది. ఏప్రిల్ 1 తేదీ నుండి ఈ రైలు సమయాలలో మార్పుచేయటంవల్ల విజయవాడనుండి రాత్రి 8-20 గంటలకే బయలుదేరుతున్నది. దక్షిణ రైల్వేలో ఏ ఇతర రైలునుండిదిగే ప్రయాణీకులకు ఈరైలు అందుబాటులోఉండే అవకాశం లేకుండాపోయింది.

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అనంతరెడ్డి ఈ సందర్భంలో ఒక ప్రకటనచేస్తూ రైల్వేఅధికారులు ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొనక తమ ఇష్టంవచ్చినరీతిన రైలు సమయాలు మార్చటం సమంజసంగా లేదని అన్నారు-

రైలుకాలనిర్ణయములలోఈమార్పువల్ల పగలు సుమారు 12 గంటల వ్యవధిలోపల విజయవాడవైపు నుండి హైద్రాబాద్ వైపు ప్రయాణముచేసే వారికి వేరు రైలులేదు.

పోచంపల్లిలో భూజయంతి ఉత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 14

భూదానము ప్రారంభమైన 18 ఏప్రిల్ భూజయంతిగా ప్రతి సంవత్సరము దేశమంతటావర్యసేవాసంఘముచే జరుపబడుచున్నది. వినోబాజీ ఆదేశానుసారము ఈ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ సర్వోదయసమితి ఆధ్వర్యాన ఏప్రిల్ 16 నాడు భూదానగంగోత్రి పోచంపల్లిలో వినోబా మందిరము సన్నిధిన భూజయంతి కార్యక్రమము మూడు రోజులుజరుగగలదు. ఈ సందర్భము న ప్రముఖులు ఉపన్యసించెదరు ఫిలిం ప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవి.

.....

మలేషియా డిప్యూటీ ప్రధాని సింహళ పర్యటన

కొలంబో, ఏప్రిల్ 14

మలేషియా డిప్యూటీ ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ భార్యతోను మరికొంతమంది అధికారులతోను రెండు దినాల పర్యటనపై నిన్న సింహళంచేరాడు. సింహళహోమమంత్రి శ్రీజయవర్ధనే, భారత తాత్కాలిక హైకమిషనర్ శ్రీ కె. పి. నాయర్‌లు స్వాగతమిచ్చారు. టున్‌రజాక్ బృందం నెలరోజులుగా ఆ దేశాల్లో పర్యటిస్తూ ఢిల్లీ మతిలీగా కొలంబో వచ్చారు.

చాంద్ర విశ్వావసు సం॥ చైత్ర శుద్ధ పూర్ణిమ తె 4-32 హస్త ప 12-24 రా వ 8-21 ము: 9-56
హనుమజ్జయంతి, మదన పూర్ణిమ దమనోత్సవః-భార్గవ రాశ్రవతం (శాలివాహన శకము: 25-1-1887)
15-4-1965 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

15-4-1965
గురువారము

జాతీయ సమైక్యత

—•••—

రెండురోజుల క్రిందట ఢిల్లీలో జరిగిన ఒక సమావేశములో [illegible] మన దేశము యీరోజు చాల క్లిష్టమైన పరిస్థితులను యెదుర్కొంటున్నదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ప్రకటించారు. ఈ క్లిష్ట పరిస్థితుల కారణంగా దేశ ప్రజల బాధ్యతలు ద్విగుణీకృతమగుచున్నవని గూడ మొన్నటి ఢిల్లీ సమావేశములో మాటాడుచు ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి తెలిపినారు. ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి మొన్నటి సమావేశములో ఉద్యోధించినటు నేటి మన అంతర్గత సమస్యలను, బహిర్గత సమస్యలను సమర్థవంతముగా యెదుర్కొనడము, వాటిని పరిష్కరించుకొనడము మన బాధ్యత; మన కర్తవ్యము. ఇదే సందర్భములో శ్రీ శాస్త్రి పక్కాణించినటు యీరోజుటి మన ఆంతరంగిక సమస్యలను, బయటి సమస్యలను ధైర్యముగా యెదుర్కొనడానికి కావలసినది జాతీయ సమైక్యత; జాతీయ సమైక్యత, క్రమశిక్షణ యీనాడు అన్నిటికంటె ప్రధానమైనవి. సకాలములో శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రిగారు జాతీయ సమైక్యత, క్రమశిక్షణల అవసరాన్ని నొక్కి చెప్పినారు.

గడచిన యేడెనిమిదిమాసాలకాలములో దేశ సమైక్యతకు భంగకరమైన అనేక శక్తులు వికృత రూపములో బయటికి వచ్చినవి. ఆహార ధాన్యాల కరువు, అధిక ధరలు, భాషా వివాదము, గోవా విలీనము తదితర సమస్యల ఫలితముగా కొన్ని అవాంఛనీయమైన ధోరణులు మన జాతీయ రంగములో ఉత్పన్నమయినవి. అవాంఛనీయమైన యీ ధోరణులఫలితముగా ప్రాంతీయ దురభిమానాలు, విభేదాలు అధికమగుచున్న సూచనలు కనుపించుచున్నవి. ఈ దురభిమానాలు, విభేదాలు యెంతమాత్రము శ్రేయోదాయకమైనవి కావు; అందువలన జాతీయ సమైక్యతకు, శ్రేయస్సుకు భంగముకలుగగలదు.ఆహారధాన్యాల కరువు మొదలుకొని భాషా వివాదమువరకు ప్రతి సమస్యలోను దేశమంతా ఒకటిఅన్న దృష్టితో పరిష్కార మార్గాలను వెదుకవలసి యుండును, కాని దురదృష్టవశాన ఆ విధముగా జరుగడములేదు; ప్రతి సమస్య విషయములోను దేశాన్ని యొక్కడికక్కడ మండలాలుగా విభజించడము జరుగుచున్నది; యిది ప్రమాదకరమైన వైఖరి, యిందువలన శాశ్వత పరిష్కారాలు కుదురవు; జాతీయ సమైక్యత యేర్పడదు. అందువలన జాతీయ దృక్పథముతోనే సమస్యలను పరిశీలించడము, పరిష్కార మార్గాలను కనుగొనడము ఉత్తమమైన మార్గము కాగలదు.

భారత సమైక్యతకు, జాతీయతకుమహోన్నతమైన చిహ్నముగా నిలిచిఉన్న జవహర్లాల్ నెహ్రూ అస్తమయము తరువాత ఆయనలేని లోటు మరింత స్పష్టముగా కనుపించుచున్నది; శ్రీ నెహ్రూ అస్తమయము తరువాత సమస్యలు మరింత క్లిష్టముగా కనుపించుచున్నవి; వాటిని పరిష్కరించుకొనడానికి అవసరమైన సమైక్యత,శక్తి, సమర్థత లోపించినటుఅనిపించున్నది. కాశ్మీరు సమస్యగాని, భారత-చైనా సరిహద్దు వివాదముగాని, నాగాభూమి సమస్యగాని యిదివరకెన్నడూ యీరోజు ఉన్నంత క్లిష్టముగా లేకుండెను. మన సరిహద్దులలో పొంచివున్న కమ్యూనిస్టు చైనా-పాకిస్తాన్‌లు మన దేశమును చిక్కులలో యిరికించడానికి రోజుకొక కుట్రను పన్నుచున్నవి. ఈ రోజు కచ్-సింధు సరిహద్దులలో, పశ్చిమ బెంగాల్‌లో, అస్సాంలో పాకిస్తాన్ సైనికుల కాల్పులు ఆగిపోయి ఉండవచ్చును; కాని యీ రెండు దేశాలవలన రేపు యేమి కానున్నదో ఊహించడము కష్టము; యిరువదినాలుగు గంటల వ్యవధిలోనే పాకిస్తాన్ తిరిగి కాల్పులను ప్రారంభించవచ్చును; కమ్యూనిస్టు చైనా మరేదో సమస్యను కల్పించవచ్చును, అందువలన జాతీయ సమైక్యత, అనవరత జాగరూకత ప్రతి క్షణము అవసరమైనవి.

.....—.....

రు. 1.4కోట్ల విలువగల భారత సరుకులు జెక్ కొనుగోలు

బొంబాయి, ఏప్రిల్ 14

ఇండియాలో తాము మజాం చేసినటువంటి గత 12 రోజులలో 1.4 కోట్ల రూపాయల విలువగల సరుకులను ఈదేశము నుండి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకొన గలిగినట్లు జెకోస్లావేకియా త్రిసభ్యవాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కె. పెట్రిక్ నిన్న యిక్కడ తెలియజేశారు.

జెకోస్లావేకియా మనదేశము నుండి కొనుగోలు చేసేసరుకులలో, నూలు, నూలువస్త్రాలు పాదరక్షలు మొదలగునవి ఉన్నవి.

ఈ సంవత్సరం తమ దేశం ఇక్కడి నుండి 2 లక్షలజతల పాదరక్షలను దిగుమతి చేసుకొన నున్నదని, ఇంతపెద్ద మొత్తములో దిగుమతి చేసుకొనడము మునుపు జరుగలేదనీఅయితే,1966లో ఇంతకన్న ఇబ్బడి మొత్తాన్ని దిగుమతి చేసుకొననున్నామని ఈ ప్రతినిధివర్గం నాయకుడు తెలియ జేశారు.

గత సంవత్సరం భారత జెకోస్లావేకియా దేశాలమధ్య నాలుగు కోట్ల రూపాయల వ్యాపారం జరిగినదని శ్రీ పెట్రిక్ తెలియ జేశారు.

చైనా-పాకిస్తాన్‌లచే కాశ్మీరు భూభాగం కబళింపు

చైనాకు భార ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

పాకిస్తాన్ చైనాలు పచ్చి అవకాశవాద రాజ్యాలుగా మారి జమ్మూ కాశ్మీర్ యొక్క భారత భూభాగాన్ని ఆక్రమించు కుంటున్నాయని భారత ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణను ఇటీవల పెకింగ్ ప్రభుత్వానికి పంపింది. పాకిస్తాన్ చైనాలు ఈ మధ్య సరిహద్దు ఒప్పందమంటూ ఒకటి చేసుకున్నాయి. పాకిస్తాన్ తనకు చెందని కాశ్మీరులోని భారత భూభాగాన్ని కొంత చైనాకు ధారాదత్తం చేసింది.

చిరుతపులిచర్మం కోట్లకు రాకుమార్తెల స్వస్తి

మద్రాసు, ఏప్రిల్ 14

జంతు శాస్త్రవేత్త ప్రొఫెసర్ బెర్న్హార్డ్ గ్రిజిమెక్ (ఫ్రాంక్‌ఫోర్టు) సినీతార జీనా లోల్లో బ్రిగిడాకు "చిరుతపులి చర్మం దుస్తులు ఇక మానుమని బహిరంగంగా విజ్ఞప్తి చేశాడు. ఆఫ్రికాలోని వన్యమృగాల సంరక్షణకు ఈ ప్రొఫెసర్ కొన్ని సంవత్సరాలుగా పంచ వన్యమృగ సంరక్షణ సంస్థతో కలసి ప్రబోధం చేస్తున్నాడు. తత్ఫలితముగా ఇంగ్లండు దేశరాణి. జాక్విలైన్ కెన్నడీ, డన్ రాకుమార్తెలు చిరుత పులిచర్మంకోట్లు యిక కొనరాదని నిశ్చయించుకున్నారు.

"బీదలను నిర్లక్ష్యంచేసే ప్రభుత్వానికి అధికారంలో వుండే హక్కు వుండదు"

—శ్రీ కామరాజ్ అభిభాషణ

మద్రాసు, ఏప్రిల్ 14

దేశ ప్రజలు జాతీయ భావాన్ని పెంపొందించుకొని, అనైక్యత--తిరోగామి శక్తులను ఎదుర్కొవలసిందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ ఉద్బోధించారు.

జాతీయ వారోత్సవంలో జలియన్‌వాలాబాగ్ దినోత్సవ సందర్భములో ఏర్పాటైనబహిరంగసభలో ప్రసంగిస్తూ దేశంలో ఐక్యతను ఛిన్నాభిన్నంచేస్తే జాతీయ పురోభివృద్ధి, ఆర్థిక వనరులు దెబ్బతింటాయని, విచ్ఛిన్నకరశక్తులను ప్రోత్సహించే వాళ్లు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

"శాంతియుత విధానాల ద్వారా కాంగ్రెసుప్రభుత్వం సోషలిస్టు సమాజ స్థాపన చేస్తున్నది. సామాన్య ప్రజల స్థితి బాగుపడాలంటే సోషలిజం తప్ప వేరేమార్గంలేదు. రాజ్యాంగం ఇచ్చిన హామీనినుసరించి ప్రజలకు సమానావకాశాలు లభించాలి. వాటిని నిర్లక్ష్యం చేస్తే, బీదలను మరచిపోతే ఏ ప్రభుత్వానికి అధికారంలో వుండే హక్కులేదు" అని శ్రీ కామరాజ్ అన్నారు.

తిరోగమన శక్తులు కాంగ్రెసు కూలదోయాలని ప్రయత్నాలు చేస్తున్నవని కాని కాంగ్రెసు తన లక్ష్యం వైపు సాగుతూవుంటే ఎవరు ఏమీ చేయలేరని శ్రీ కామరాజ్ చెప్పారు.

అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు వివాదం (కమాండర్స్)

సెక్టర్ కమాండర్‌ల సమావేశం ఒప్పందానికి రానిస్థితి

షిల్లాంగ్, ఏప్రిల్ 14

భారత-పాకిస్తాన్ సెక్టర్ కమాండర్‌లు భారతదేశ భూభాగంలోని సుతారకండేలో మొన్న సమావేశం అయ్యారు. అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు తగాదా గురించి ఎలాంటి ఒప్పందానికి వారు రాలేకపోయారని అధికారవర్గాలు నిన్న సాయంత్రం ప్రకటించారు.

అయినా యుద్ధవిరమణను కొనసాగించవలసిందని ఉభయదేశాల సెక్టర్ కమాండర్‌లు అంగీకరించారు.

కరీంగంజ్ టవున్ దగ్గరలోని గోవిందపూర్ ప్రాంతపు భారత భూభాగాన్ని 7 ఏప్రిల్‌న పాకిస్తాన్ దళాలు బలవంతముగా ఆక్రమించుకొన్నాయి.

గత శనివారం తూర్పు పాకిస్తాన్ తన రైఫిల్‌దళాలని ఉపసంహరించుకొన్నా తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళంలోని కొందరు ఆ ప్రాంతంలో దొంగ వేషాలతో తిరుగుతున్నారని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

తూర్పు పాకిస్తాన్ దళాల భారీ కాల్పులవల్ల, దురాక్రమణ కారణముగా గోవిందపూర్ ప్రజలు ఆ ప్రాంతాన్ని ఖాళీచేశారు. ప్రస్తుతం మళ్ళీ తిరిగివస్తున్నారని, మళ్ళీ దళాలు గత శనివారం నుండి కాల్పులు జరపలేదని స్పష్టమవుతూవుంది.

నిర్మాణాత్మకమైన విమర్శల ప్రభుత్వము ఆహ్వానిస్తుంది

శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

జలంధర్, ఏప్రిల్ 14

జాతీయాభివృద్ధి కృషిలో ప్రతికలు ప్రధానపాత్ర వహించాలని ప్రజలలో జాతీయ గౌరవ భావాన్ని పెంపొందించాలని సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ పేర్కొన్నారు.

ప్రభుత్వం నిర్మాణాత్మకమయిన విమర్శల ఆహ్వానించగలదన్నారు వీరు. ప్రభుత్వంలోని లోపాల బయలు పెట్టడంలో తప్పు లేదని కాని చేసేవిమర్శల వల్ల దేశము అధ్వాన్నమవుతున్నదనే దురభిప్రాయం కలుగరాదని శ్రీమతి గాంధి అన్నారు. గత 17 సంవత్సరాలలో మనదేశమంతగా ఏఇతర దేశము అభివృద్ధిని సాధించలేదని వీరన్నారు.

.....—

ఇద్దరు వామపక్ష కమ్యూనిస్టుల విడుదల

హైద్రాబాదు, ఏప్రిల్ 14

భారత రక్షణ నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ అరెస్టు చేయబడిన అతివాద కమ్యూనిస్టులలో ఇద్దరు విడుదల చేయబడినారు

వీరిద్దరు అచ్యుత రామారావు, జి. రామిరెడ్డి. వీరు వామపక్ష కమ్యూనిస్టుపార్టీతో అన్ని సంబంధాల తెగదెంపులు చేసుకొనడానికి నిర్ణయించుకున్నారు.

ఢిల్లీలో అవిటివారి పునరావాస కేంద్రం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

అవిటివారయినటువంటి పిల్లలు సమాజానికి ఉపయోగపడేవిధంగా తీర్చిదిద్దేదుకు వారిపట్ల అందరు శ్రద్ధ వహించాలని ప్రధానమంత్రి శ్రీలాల్ బహదుర్ శాస్త్రి ఉద్బోధించారు. అవిటివారైనప్పటికి వారికి సరియైన విద్యావకాశాలు కలిపించినట్లయితే వారు గొప్పవారై సమాజానికి ఉపయోగ పడగలరని ప్రధాని అన్నారు.

ఉదాహరణకు రూజ్వెల్టు మశూచి వ్యాధికి గురియైనారు కాని, ఆయన పట్టుదల పరిశ్రమ ప్రజాసేవానాశక్తి ఆయనను గొప్పవాడిని చేశాయి అని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

నెహ్రూ స్మారక వికలాంగ చికిత్సాలయభవనాలకు శంకుస్థాపనచేస్తూ ప్రధాని ఈ విషయాలు చెప్పారు.

కేంద్ర దేశీయాంగశాఖామంత్రి శ్రీ జి. యల్ నందా ప్రసంగిస్తూ. అంగవికలులకు, వారికితోడ్పడేసంస్థలకు చేయూత నీయవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆకలిని చంపే ఔషధం

అహ్మదాబాద్, ఏప్రిల్ 14

గుజరాత్ ప్రభుత్వం నియమించిన పదకొండు మంది గల కమిటీ రాష్ట్రములో లభించే 1047 వివిధ ఔషధ మూలికల పట్టికను సమర్పించారు. వాటిలోనే ఒకటి ఆకలిని చంపే ఓషధి "శాలైకుంధా".

శ్రీ రసిక్‌లాల్ వైద్యనాయకత్వం వహించిన ఈ కమిటీ రాష్ట్రములోని వివిధ ప్రాంతాల్లో సంవత్సరముపాటు పరిశీలించింది.

వీరు సమర్పించిన పట్టికలో చాలా రకాల ఓషధులు వున్నాయి. "దేవ ఆదు" అనే ఆడవి అల్లం జలుబుకు బాగా పనిచేస్తుందని, "విశాడో" అనే ఓషధి కామెర్ల వ్యాధిని నయం చేస్తుందని తెలుస్తుంది.

"కాలైకుండా" అనే ఓషధి వాన్వాడా, సెల్‌వాసా, దెదైపాడా అనే కొండ ప్రాంతాలలో తీగె వేరుగా పెరుగుతూ వుంది; దీనిని వుడకబెట్టి 12 గంటలవరకు నీళ్ళలో వేసి ఉడికిస్తే 45 రోజులవరకు ఆకలి వేయదు

1047 మూలికల పట్టికలు 500 వరకు కొత్తగా కనిపెట్టబడిన ఓషధులు.

.....

రెండు భారత టాంకులు ధ్వంసపరచబడినాయట

కరాచి, ఏప్రిల్ 14

కంజర్‌కోట్ ప్రాంతంలో పాకిస్తాన్ సరిహద్దు చౌకీలపై భారత సైనికులు దాడి చేయగా రెండు టాంకులు ధ్వంసం చేయబడినవని మరో నాలుగు చెడగొట్టబడినవని పాక్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరుతెలిపారు.

భారత సైనికులు టాంకులతో విజృంభించగా పాక్‌దళాలు మరఫిరంగులు, మరతుపాకులతో ఎదుర్కొన్నవట.

ఈవార్త అసత్యమని భారతప్రభుత్వ ప్రతినిధి ఖండించినటుల ఢిల్లీవార్త.

సీతారాంపేటలో శ్రీరామనవమి ఉత్సవం

సీతారాంపేట, ఏప్రిల్ 14

ఇబ్రాహింపటన్ తాలూకా సీతారాంపేట గ్రామంలో శ్రీరామకల్యాణోత్సవము మిక్కిలి వేడుకతో జరుపబడింది. ఆబాలగోపాలము కల్యాణమునకు విచ్చేసి మిగులభక్తితో దైవదర్శనము గావించుకొని భజనలు, పూజలు సలిపిరి.

కల్యాణమువకు ముందు ఈ గ్రామమునకు అర్ధమైలు దూరములో వున్న శ్రీరాముని పాదము (అరణ్యవాసం చేసినప్పుడు నడిచిన పాద చిహ్నమని ప్రతీతి)ను పూజి చిరి. రాత్రి ఊరేగింపులో గృహిణులు హారతులనిచ్చిరి.

.....—.....

వైశాఖ ఉత్సవ సందర్భంగా గంగానదిలో స్నానాలు

హరిద్వార్, ఏప్రిల్ 14

వైశాఖ ఉత్సవ సందర్భములో ఇక్కడ గంగానదిలో హర్‌కిపౌరి వద్ద శ్రీమతి విజయలక్ష్మి పండిత్ మురార్జీ దేశాయి రష్యాలోనిభారతరాయబారి టి. ఎన్. కౌల్ కేంద్ర మంత్రి ఎస్. కె. దే స్నానాలు చేశారు. మొత్తము నాల్గు లక్షలకు పైగా నిన్న గంగానదిలో స్నానాలు చేశారు.

ఫిర్యాదులను విచారించేందుకు ట్రిబ్యునల్

శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచన

పాట్నా, ఏప్రిల్ 14

కోటాలు, పర్మిట్లు, లైసెన్సులను కేటాయించే విషయంలో ఎవరికైనా ఫిర్యాదులుంటే వాటిని బహిరంగంగా విచారించేందుకు ప్రత్యేక అధికారాలతో ఒకట్రిబ్యునల్ నుఏర్పాటుచేయాలని బిహార్ గవర్నర్ శ్రీ యమ్. అనంతశయనమయ్యంగార్ సూచించారు.

బిహార్ సదాచార్ సమితి రాష్ట్ర భారత్ సేవక్ సమాజ్ సంయుక్త ఆధ్వర్యాన జరుగుతున్న 'సదాచార్ దివస్' సందర్భంలో శ్రీ అయ్యంగార్ ఉపన్యసించారు.

పైనపేర్కొన్నట్రిబ్యునల్ గురించి మాట్లాడుతూ అలాంటిది అవినీతిచర్యలనుబహిర్గతంచేస్తుందనిప్రజల బాధలను ప్రభుత్వ దృష్టికివస్తాయని ఆయన అన్నారు.

శ్రీ అయ్యంగార్ ఇంకా యిలా అన్నారు—.

"విశృంఖలమైన కార్మిక సంఘాల వల్ల ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో పేరుకొనిపోయిన కాగితాల పయి సమయానికి చర్యతీసుకోకుండా దీర్ఘకాలముగా కేసులను మురగపెట్టుతూ వుండడంవల్ల అవినీతి పెరుగుతూవుంది. కార్మికులలో పనిచేసే సమర్థతను వృద్ధిచేయలేని కార్మిక సంఘాలను చట్టవిరుద్ధముగా ప్రకటించి వేయాలి.

శ్వాస యంత్రం

లండన్, ఏప్రిల్ 14

ఏ కారణం చేతనైనా ఆకస్మికంగా శ్వాస ఆగిపోయేవారి ఊపిరితిత్తులు పనిచేసేట్టు చెయ్యడానికి ఉపయోగపడే కొత్తరకం యంత్రాన్ని బ్లీజ్ అనస్థిటిక్ ఎక్విప్‌మెంటు లిమిటెడ్ తయారుచేసినది. దానంతటదే పనిచేసే యంత్రమిది. పరికరాలన్నీ అమర్చి ఉంటవి.

శిక్షణ పొందని అపరేటర్ కూడా పనిచేయించవచ్చు ఈ యంత్రంతో, కావలసినచోటికి సులభంగా తీసుకు వెళ్ళవచ్చు. రోగి పెద్దవాడైనా చిన్న బిడ్డ అయినా ఎంత వత్తిడికి శ్వాసకోశం పనిచేయడ మవసరమో అంత వత్తిడికి పనిచేస్తుంది ఈ యంత్రం.

బరువు పౌ 27లు. 72 గాల్లన్ ప్రాణవాయువుసిలిండరూ, గొట్టాలూ ముఖాచ్ఛాదనమూ ఉంటది పెట్టెలో. అపరేటర్ చేయవలసిన పనల్లా ఆచ్ఛాదనమును రోగి ముఖానికి తగిలించడమే. సిలిండరు 40 నిమిషాలు పని చేస్తుంది. కొత్త సిలిండర్‌ను 12 సెకండ్లలో అమర్చవచ్చు యంత్రంలో.

బందరు ఆసుపత్రిలో యన్.జి.ఓల కొరకు ప్రత్యేక వార్డు

మచిలీపట్టణం, ఏప్రిల్ 14

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్.జి.ఓలకొరకు 88వేలరూపాయల ఖర్చుతోనిర్మించతలపెట్టిన ప్రత్యేకవార్డుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి శంకుస్థాపనచేశారు. ఆస్పత్రుల్లో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగావార్డు నిర్మించడం దేశములోనే ఇది మొట్టమొదటి పర్యాయమని శ్రీ రెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

శంకుస్థాపన ఉత్సవానికి రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖల మంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

.....—

బందరు మహిళా సేవామండలి సభలు

ముఖ్యమంత్రిచే ప్రారంభం

మచిలీపట్టణం, ఏప్రిల్ 14

బాలల శాస్త్ర పఠనాభిలాషను పెంపొందించేందుకు రాష్ట్రమంతటా బాలవిజ్ఞాన మండలులను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఇక్కడ వెల్లడించారు.

మూడురోజులపాటు ఇక్కడజరుగనున్నటువంటి మహిళా సేవామండలి రజతోత్సవాలను ప్రారంభిస్తూ మహిళలకు మండలి 'పార్టుటైం' ఉద్యోగాలను కల్పించాలని వారికి ప్రభుత్వము కూడా సర్వ సహాయం చేయగలదని శ్రీ రెడ్డి అన్నారు.

.....—.....

ఉ. వీట్నాంచే అమెరికన్ విమానాల కాల్చివేత

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 14

ఉత్తర వీట్నాం సైనిక దళాలు చొచ్చుకొనివచ్చిన మూడు అమెరికన్ విమానాలను కాల్చి కూల్చాయని, ఇంకా ఎన్నో ఇతర విమానాలను ధ్వంసం చేశాయని, నవజైనా వార్తా సంస్థ హనోయ్‌నుండి ప్రకటిస్తూవుంది.

జంటనగరాల్లో పట్టపగటి దొంగతనాలు పెరుగుదల

(గోలకొండ పత్రిక విలేఖరి)

హైద్రాబాదు, ఏప్రిల్ 14

ఈ మధ్య కొంతకాలంగా నగరంలోని కొన్ని ప్రాంతాలలో పట్టపగలు దొంగతనాలు మామూలైపోయాయి. పోలీసులు తాము చేయగలిగిన ప్రయత్నాలన్నీ చేస్తూనేఉన్నామని చెబుతున్నారు కానీ ఫలితం చెప్పుకోదగినదేమీ కనుపించటంలేదు.

ఇటీవలే లింగంపల్లి ప్రాంతంలో పట్టపగలు మెయిన్ రోడ్ ప్రక్కనే ఉన్న ఒక విద్యార్థి గదితాళం పగులగొట్టి పుస్తకాలు, బట్టా, పెట్టా బెడ్ అంతా ఎవరో ఎత్తుకపోయారు. అతడు మధ్యాహ్నం కొంతసేపు భోజనానికి ఎటో బైలుకువెళ్ళి వచ్చేవరకు ఈ సంఘటన జరిగింది. పోలీసులకు ఫిర్యాదుచేయగా, దర్యాప్తు తతంగం కొంతకాలంజరిపి ఆ తరువాత వారు తమ నిస్సహాయతను తెలుపుతూ ఒక శ్రీముఖం పంపించారు. అదే ప్రాంతములో మరొకరి ఇంట్లో పట్టపగలు గోడ గడియారం ఎవరో ఎత్తుకుపోయారు. ఈ విషయంలో కూడా పోలీసులు దొంగను కనుగొనడంలో విఫలులయినారు.

హైద్రాబాదు పరిస్థితి ఇలాఉండగా సికింద్రాబాదులో కూడా కొన్ని ప్రాంతాలలో పగటి దొంగతనాలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

ఈనెల 10న మధ్యాహ్నం న్యూబోయిగూడలో ఉన్నటువంటి శ్రీ యం. యస్. రామబ్రహ్మం ఇంటి తలుపు తాళాలుపగులగొట్టి ఒక బుక్ ట్రాన్సిస్టర్ రేడియో మరి కొన్ని విలువైన దుస్తులు ఎవరో అపహరించారు.

గాంధీఆస్పత్రిలో డాక్టర్‌గా పని చేస్తున్నటువంటి శ్రీమతిరామబ్రహ్మం ఆస్పత్రినుండి మధ్యాహ్నం 2 గంటలకు ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరచి సామానంతా చిందరవందరగా పడేసి కనిపించాయి. మార్కెట్ రోడ్ పోలీసు స్టేషన్‌లో ఈ విషయము ఫిర్యాదు చేయబడినది. కేసు దర్యాప్తు జరుగుతున్నట్టు తెలుస్తున్నది. ఈ సంఘటనలు ఇళ్ళకు తాళాలు వేసుకొని పగటిపూట ఆఫీసులకు ఇతర పనులకు వెళ్ళేవారందరికీ పెద్ద ఆందోళనను కలిగిస్తున్నది.

.....—.....

ఔతాపూర్ గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా

వరంగల్, ఏప్రిల్ 14

వరంగల్ జిల్లా ఔతాపూర్ గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. విద్యుచ్ఛక్తి గ్రామాలకు వరము లాంటిదని వ్యవసాయానికి అనుబంధంగా పెక్కు పరిశ్రమల ఏర్పరచుకొనవచ్చని ఈ విధంగా ప్రజలు తమ ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచుకొనవచ్చని మంత్రి సలహా ఇచ్చారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు ధర్మారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు-

---

అమెరికన్ ఉద్యోగి కాల్చివేత

సైగాన్, ఏప్రిల్ 14

గత ఆగస్టు మాసములో వియత్‌కాంగ్ గందరగోళంలో నిర్బంధితులయినటువంటి అమెరికా అధికారి జోసప్ గ్రేంజర్ తప్పించుకపోవడానికి యత్నించాడనే సాకుతో కాల్చివేయబడినాడని ఇక్కడి అమెరికా కార్యాలయానికి హనోయ్‌నుండి వార్తలు అందాయి.

పాకిస్తాన్ దురుద్దేశాలు

సరిహద్దుల రక్షణకు అంతా జాగ్రత్తపడాలని శ్రీ పాటి

శాస్త్రీయ పద్ధతిలో వేతనాల పరిశీలన

ప్రభుత్వానికి ఉపాధ్యాయసంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 14

వేతన నిర్ణాయక సంఘం ప్రభుత్వోద్యోగుల వేతనాల స్కేళ్ళ పునః పరిశీలనకు పూనుకునే ముందు వాటిని శాస్త్రీయంగా పరిశీలించటం అవసరమనే అభిప్రాయాన్ని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వ్యక్తపరచినది.

గత శని, ఆదివారాలు ఇక్కడ జరిగినటువంటి రాష్ట్ర ఉపాధ్యాయ కార్యవర్గం ఒక తీర్మానం ద్వారా ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తూ వేతనాల నిర్ణయం విషయానికి సంబంధించినవిధానాలు రూపొందించటంలో ఉద్యోగులకు కూడా ప్రాతినిధ్యము ఇవ్వాలనీ, అందువలన ఏకసభ్య వేతన నిర్ణాయక సంఘంలో ఉద్యోగుల ప్రతినిధులకు కూడ ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

చిట్ టెండర్ నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనికి పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కాంట్రాక్టర్లు ప్రముఖ కంపెనీల నుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పని పేరు	పనియొక్క అంచనా విలువ	ధరావతు పైకం	టెండరు డాక్యుమెంటుల విలువ సెల్సుటాక్సుతో సహా (తిరిగి చెల్లించబడదు)	పని పూర్తి చేయు సమయం
1.	టర్బో ఆల్టర్నేటర్ ట్రేనియన్ హౌస్ మరియు హీటరుచే మొదలగు వాటిసూపరస్ట్రక్చరు ఫౌండేషన్ నిర్మాణం రామగుండం పవర్ స్టేషన్ ఎక్స్టెన్షన్ స్కీం "బి" స్టేషను. యూనిట్ - 1, 62.5. ఎం.డబ్ల్యు. సిట్కు పూర్తి ఇటుక తాపీ ఆర్. సి. సి. మరియు ఫేబ్రికేటెడ్ స్టీలుతో వుండవలెను.	12.60 లక్షలు	81,500	76.50	12 నెలలు
2.	రామగుండం పవర్ స్టేషన్ ఎక్స్టెన్షన్ స్కీం "బి" స్టేషన్ యూనిట్ - 1, 62.5 ఎం.డబ్ల్యు. సెట్కు అసెసరీలు అన్నిటితో సర్క్యులేటింగు వాటరు మరియు సర్క్యులేటింగు వాటరు పంపు హౌస్ కొరకు ఆర్. సి. సి. కాండ్యూట్సు నిర్మాణం.	8 లక్షలు	20 వేలు	40.80	9 నెలలు

1. కాంట్రాక్టుఫారం K 2 లో వుండవలెను.
2. టెండర్లు దిగువ సంతకము చేసినవారికి తమ కార్యాలయము నెం. 5-9-259 కంగోటీరోడ్డు, హైదరాబాద్-1 నందు 20-5-65 నాడు సాయంకాలం 3-00 వరకు తీసికొనబడి అదేరోజున సాయంకాలము 4-00 గంటలకు దిగువసంతకము చేసినవారితో గాని లేక వారి ప్రతినిధితో గాని, టెండరుదార్లు లేక వారితో ఆమోదించబడిన ఎజెంట్లఎదుట తెరవబడును.
3. టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకము చేసిన వారి కార్యాలయంలో 4-5-65 నుండి అది పనిచేయు సమయమున దరఖాస్తుతో పొందవచ్చును.
4. ఉద్దేశ్యమున్న టెండరుదార్లు దరఖాస్తులో కావలసిన టెండరు డాక్యుమెంటులకు "సూపరింటెండింగు ఇంజనీరు రామగుండం థర్మల్ స్కీం, రామగుండం, కరీంనగరుజిల్లా, ఆంధ్రప్రదేశ్", పేరున ప్రత్యేక ట్రెజరీ చలాను లేక స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాదు లేక స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాల యొక్క క్రాస్డు డిమాండు డ్రాఫ్టును పైన పేర్కొన్న టెండరు షెడ్యూలు విలువకొరకు పంపవలెను.
5. ఒకసారి చెల్లించిన టెండరు విలువ ఎట్టి పరిస్థితులలోను తిరిగి చెల్లించబడదు.
6. టెండరుఫారములు రిజిష్టర్డు పోస్టులో పంపదలచిన రు. 5/- మనియార్డరు ద్వారా ప్రతిటెండరుకు అధికముగా పంపవలెను.
7. పైన ఉదహరించిన ధరావతుపైకం "ది సూపరింటెండింగు ఇంజనీరు రామగుండం థర్మల్ స్కీం, రామగుండం, కరీంనగరుజిల్లా, ఆంధ్రప్రదేశ్, పేర స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాదు లేక స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాల యొక్క క్రాస్డు డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించలెవను.

(సం) కె. వి. శ్రీనివాసరావు
చీఫ్ ఇంజనీర్ (సివిలు)
ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు, హైదరాబాదు-1.

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీసు

ఈ దిగువ పనులకై 27 ఏప్రిల్ 1965 పగలు ఒంటి గంటవరకు వర్సంచేసి ప్రాతిపదికపై నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	పని అంచనా విలువ	సెక్యూరిటి డిపాజిట్	ఎర్నెస్టు మనీ	పనిపూర్తి చేయవలసిన కాలం (చెల్లించవలసిన డిపాజిటు)
1. కాజీపేట-I టైప్ క్వార్టర్ల 16 యూనిట్ల నిర్మాణం.	రు. 60000/-	రు. 800/-	రు. 1200/-	వర్షాకాలం కలుపుకొని 6 నెలలు
2. లాలాగూడా-II టైప్ మల్టి స్టోరిడ్ క్వార్టర్లు 16 యూనిట్లను మెకానికల్ ఎలక్ట్రికల్ ఎస్ అండ్ టి మరియు పర్సనల్ డిపార్టుమెంట్ వారికై నిర్మించుట.	108000/-	515/-	2060/-	వర్షాకాలం కలుపుకొని 10 నెలలు
3. 3 అడిషనల్ చిన్న లూప్స్ 2 యూనిట్లు రెండవ టైప్ వి ఒకటవ టైప్ క్వార్టర్లు ఐదు యూనిట్లు మరియు రిటేనింగ్ వాల్ హౌలాలి ట్రాన్సిట్ యార్డువద్ద నిర్మించుట.	68000/-	340/-	1360/-	4 నెలలు
4. లాలాగూడా- టైప్ I మల్టి స్టోరిడ్ క్వార్టర్ల 32 యూనిట్లను ఎలక్ట్రికల్ మెకానికల్ స్టోర్స్ శాఖలకై నిర్మించుట.	120000/-	600/-	2400/-	వర్షాకాలం కలుపుకొని 10 నెలలు
5. హైదరాబాద్- టైప్ I మల్టి స్టోరిడ్ క్వార్టర్ల 32 యూనిట్లను ఆపరేటింగ్ కమర్షియల్ ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ల నాల్గవ తరగతి ఉద్యోగులకై నిర్మించుట.	20000/-	600/-	2400/-	వర్షాకాలం కలుపుకొని 10 నెలలు

మిగతా వివరములు మరియు టెండరు ఫారములు ఒక్కొక్కటి రు. 2 ఖరీదుచేసే డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

మహారాష్ట్రలో గోవా విలీనానికే ప్రజానుకూల్యం

ప్రధానిశాస్త్రి గోవన్ నాయకుల వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

మహారాష్ట్రవాది గోమాంతక పార్టీ ఉపాధ్యక్షులు వి. యస్. లాహాండే గోవా కిసాన్ పరిషత్ అధ్యక్షులు యస్. హెచ్. నాయక్ ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రిని నిన్న కలసి గోవన్‌లలో అధిక సంఖ్యాకులు మహారాష్ట్రలో గోవా విలీనాన్ని కోరుతున్నారని తెలిపారు. ఈఇద్దరు గోవన్ నాయకులు ప్రస్తుతం అస్సాన్ జైలులో మగ్గుతున్న గోవా స్వాతంత్ర్యయోధుడు మోహన్ లక్ష్మణ్ రనడేను త్వరలో విడిపించవేసేందుకు ప్రయత్నించాలని ప్రధానినికోరారు.

నగరంలో పాల సరఫరా కేంద్రాలు

హైదరాబాదు, ఏప్రిల్ 14

పాలసరఫరా పథకంకింద రాజధానినగరంలో 39 పాలకేంద్రాలు నిర్వహింపబడుతున్నవి. నగరంలో ఏ ప్రాంతంలోనయినను ఈ కేంద్రం నెలకొల్పుటకు ఏమి షరతులు అవసరమో ఒక అధికార ప్రతినిధి వివరించారు. అతను తెలిపినదాని ప్రకారం 1. ఆ ప్రాంతంలోపాల వినియోగం ఎక్కువగా ఉండి యుండాలి. 2. సాధ్యమైనంతవరకు ఆ ప్రాంతం పాల సరఫరా వాహనాలు తిరిగేమార్గంలో ఉంటే రవాణాకు ఇబ్బంది ఉండదు.

స్వాతంత్ర్య మృతవీరులకు శ్రద్ధాంజలి

జలియన్ వాలా బాగ్ దిన సందర్భాన

అమృతసర్, ఏప్రిల్ 14

దేశస్వాతంత్ర్య పోరాటంలో అసువుల బాసిన వీరులకు నిన్న మధ్యాహ్నము ఇక్కడ రెండు నిముషాల నేపు మౌనశ్రద్ధాంజలిని దాదాపు 15 వేల ప్రజలు సమర్పించారు. వీరిలో కేంద్ర సమాచార ప్రసారశాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి పంజాబ్ ముఖ్యమంత్రి రామ్‌కిషన్ కలరు.

జలియన్‌వాలాబాగ్ మృతవీరుల జ్ఞాపకార్థం ఏర్పరచబడిన 45 అడుగుల ఎత్తు స్థలకం వద్ద ఈ కార్యక్రమము ఏర్పాటుచేయబడింది. 1919 లో ఇచ్చట వందలాదిమంది మూకఉమ్మడిగా చంపబడినారు.

మశూచి నిర్మూలనకు పెద్దఎత్తు ఉద్యమం

అమెరికా అధ్యక్షుని ఉద్బోధ

వాషింగ్టన్, ఏప్రిల్ 14

ప్రెసిడెంటు జాన్సన్ బుధవారము నాడు ప్రపంచఆరోగ్య దినోత్సవసందర్భముగా ఒక ప్రకటనచేస్తూ మశూచి నిర్మూలనకు ప్రపంచంఅంతా సహకరించే పెద్దఉద్యమం సాగించాలన్నారు

అంతర్జాతీయ ప్రాతిపదికపై కృషి సాగించినప్పుడే 'మశూచి అనేది లేకుండా చేసి, అరోక పాత జ్ఞాపకంకింద మార్చివేయగల్గుతాము. అప్పుడే ఈ ప్రపంచ ఆరోగ్యప్రదమైన, సౌఖ్యప్రదమైన నివాసప్రదేశం అవుతుంది' అన్నారాయన. ఈ ప్రపంచ ఆరోగ్యదినోత్సవం జరుపుతున్న ప్రపంచ ప్రజారోగ్యసంస్థకు మశూచి నిర్మూలన కార్యక్రమంలో అమెరికా సహాయపడుతుంది అని ప్రెసిడెంటు జాన్సన్ తెలిపారు. ప్రపంచఆరోగ్యసంస్థ తలపెట్టిన ప్రత్యేక కార్యక్రమాలకు తోడ్పాటు, మశూచి ఎక్కువగాఉన్న దేశాలకు మందులూ, వైద్యబృందాలనూ తదితర అవసర సామగ్రి పంపటము ద్వారానూ అమెరికా సహాయపడుతున్నది.

ఇండియాలో మశూచి ఎక్కువగా ఉన్నదనీ, అయితే 1963-64 లో ఇండియాలో ఈ వ్యాధి సోకినవారి సంఖ్య 60,901 నుంచి 37,587 కి తగ్గిపోయిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక తెలుపుతున్నది. 1964 లో ఆసియాలో ఈ వ్యాధి సోకినవారి సంఖ్య 84,414 కాగా 1963 లో ఈ సంఖ్య 75,488 ఉన్నది.

కచ్-సింధు సరిహద్దుకు అదనంగా పాక్ బలాలు

కరాచీ, ఏప్రిల్ 14

కచ్ సింధు సరిహద్దులో పాకిస్తాన్ సైనికబలాన్ని తగువిధంగా పెంచడానికై అదనముగా మరికొన్ని దళాలు పెంచబడినవని పాక్ విదేశాంగకార్యాలయ ప్రతినిధి ఒకరు తెలిపారు. సరిహద్దులో పాక్ బలాలు ఎట్టిపరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సిద్ధముగా ఉన్నాయని కంజర్‌కోట్ వద్దగల పాకిస్తానీ చౌకీపై దాడిచేయడానికి భారత దళాలు సిద్ధముగా ఉండటంవల్ల తమ బలాల పంపవలసివచ్చిందని ఈ తమ వివరించారు.



హైదరాబాద్-ఎ

శుక్రవారం ఏప్రిల్ 16

(405.4 మీ. 740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (శ్రీనాథుని కాశీఖండం నుండి) 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తిపాటలు) 7-20 గాంధీమార్గము 7-45 పి. యస్. ఘోటికర్; వయొలిన్ జి. లక్ష్మయ్య: భజన్లు 8-00 అం-వా, 8-15 ఆకాశవాణి గాయక గాయనీ బృందం 8-30 సి. సుందరమ్మ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన 2-01 హైదరాబాదు బి వలె 2-10 ఉ-వా, 2-20 గుడ్‌పైడే ప్రాముఖ్యం ప్రసంగం రెవరెండు ఫాదర్ జూలియన్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 పత్రికాంశము, 6-20 హైదరాబాద్ బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు బి వలె, 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఇ-వా, 9-30 హైదరాబాద్ బి వలె 10-30 అం-వా, 10-35 పత్రికా సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 పత్రికా సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-01 కందుకూరి వారి ప్రవచనాలు ప్రసంగము వి. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి 2-10 గానసుధ 2-20 హైదరాబాద్ ఎ వలె, 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకం (విజయవాడ నుండి రిలే) 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 మనకర్తవ్యము ప్రసంగం 9-30 కనకదాసుల నాల్గవ శతవార్షికోత్సవ సంగీతకచేరీ (బెంగుళూర్ నుండి రిలే) 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 బెంగుళూర్ వలె, 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాదు నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఈనెలపాట 7-20 గాంధీమార్గము 7-45 గాత్రసంగీతం: నిలయవిద్వాంసుడు 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 8-30 హైదరాబాద్ వలె, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 పత్రికాంశము (హైదరాబాదు నుండి రిలే), 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి (రూపకం) 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో 9-25 విరామ సంగీతం 9-30 కనకదాసులచతుర్థ శతవార్షిక జయంతికచేరి, (బెంగుళూరు నుండిరిలే) 10-30 అం-వా, 10-35 బెంగ్లూర్ వలె 11-00 ప్రసార సమాప్తి.

జనవరిలో ఇనుపఖనిజం ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

ఈ సంవత్సరం జనవరిలో మనదేశమందు ఇనుపఖనిజం 1998 వేల టన్నులు ఉత్పత్తి అయింది ఈ సమాచారములో గోవాలో ఇనుపఖనిజం అధికముగా ఉత్పత్తిఅయింది. గోవాఉత్పత్తి 666 వేల టన్నులు ఆతర్వాత బీహార్ రెండవస్థానాన్ని ఆక్రమిస్తున్నది బీహారులో 293 వేలటన్నుల ఇనుపఖనిజం ఉత్పత్తి అయింది.

వ్యవసాయ విజ్ఞానం: రైతులకు సూచన

చెరకు తోటలో కూరల పంట

చెరకు మోసులను నాటుతున్నప్పుడే వాటి వరుసలమధ్య త్వరగా పెరిగికాయనకువచ్చే కూరలను పండించడము వలన - అదనపు సాగు కాని అదనపు ఎరువులుగాని లేకుండానే రైతు అధికాదాయం పొందవచ్చునని మైసూరు ఉద్యాన కృషి శాఖవారు తెలపుతున్నారు.

ముఖ్యముగా బీన్సు, బఠాణీలు గనుక పండిస్తే చెరకు పైరుకు వలసిన పచ్చియాకు ఎరువు లభించడమే గాక-ఈరెండుకూరలూ మార్కెటురవాణా అయ్యేలోగా చెడిపోక మిగతాకూరల కన్న ఎక్కువకాలం నిలువవుంటాయి.

మైసూరులో చేసిన ప్రయోగాలలో ఫ్రెంచి బీన్స్ విత్తనాలను తొమ్మిదేసి అంగుళాల దూరంలో నాటారు. చెరకు మోసులు నాటిన యాభయి రోజులకు బీన్స్ కాయలను కోశారు. బీన్స్ మొక్కలను చెరకు పైరుకు పచ్చియాకు ఎరువుగా పడవేసేదున్నారు. బీన్స్‌వలన ఎకరానికి 800 రూ. ల చొప్పున హెచ్చు ఆదాయం వచ్చింది.

సరికొత్త సజ్జరకం

పంజాబులో సృష్టించబడిన ఎస్-530 అన్న కొత్తరకుసజ్జను పక్షులు బాధించలేవు. ఈ కొత్తరకము సజ్జ మొక్కలు కంకుల చుట్టూ దట్టమైన నూగును కలిగి ఉంటాయి. ఈ నూగు కంకులను పక్షులు పొడిచి తినకుండా రక్షిస్తుంది.

ఎస్-530 ఎక్కువ దిగుబడి నిస్తుంది కూడా. నీరుపెట్టిన పిన వద్దతులలో సాగుచేస్తే-ఎస్-530 హెక్టారుకు 2800 నుండి 2800 కిలోగ్రాములు (ఎకరాకు 25 నుండి 30 మణుగుల) దాక ధాన్యాన్నిస్తుంది.

జులై నెల రెండవవారములో దీనిని చల్లాలి. 90 రోజులలో కోతకువస్తుంది. 60 నుండి 75 సెంటిమీటర్ల (25 నుండి 30 అంగుళాల) వర్షంపడేచోట్లలోనూ, నీరుపెట్టి పండించే వసతిగల చోట్లలోనూ, పైరుచేయడానికి ఎస్-530 చాలా అనువైనది.

సజ్జపైరుకు నత్రజని ఎరువు

ఒక్కసారిగా నత్రజని ఎరువు వేసినప్పటికన్న రెండు దఫాలుగా వేసినప్పుడు సజ్జపైరు దిగుబడి అధికమయింది విత్తనాలు చల్లుతుండగా సగం ఎరువునూ, కంకులు ఏర్పడుతుండగా మిగతా సగమూ వేయాలి.

కానూర్‌లో జరిపిన పరిశోధనలు పై వివరాలను తెలిపాయి.

మధ్యప్రదేశ్‌లో యూరియా వాడకం

మధ్యప్రదేశ్‌లో రైతులు తమ పైరులకు కావలసిన నత్రజనిని యూరియా ఎరువు రూపంగా అందిస్తున్నారు. అమ్మోనియం సల్ఫేటుకన్న యూరియా చవక మాత్రమేకాదు, దిగుబడిని ఎక్కువ చేస్తుంది.

ఈ విషయంమీద ఆరాష్ట్ర వ్యవసాయశాఖ వారు చేసిన ప్రయోగాల వలన-వరి, గోధుమపైర్లకుయూరియా వేసినా అమ్మోనియం సల్ఫేటువేసినా ఒకటేనని, రాగి, పత్తి పైర్లకు యూరియా ఎక్కువ మంచిదని తెలిసింది. యూరియా ఎరువుని వాడడములో ఇంకొక సులువున్నది. దీనిని నేలలోకి వెయ్యకుండా, పైరుమొక్కల ఆకుల మీదికి చల్లవచ్చును. అమ్మోనియం సల్ఫేటునిట్లా చల్లడానికి వీలు లేదు.

పందుల జ్వర నివారణోపాయాలు

పందులను పెంచే రైతులు, వాటికి జ్వరం రాకుండా తగు జాగ్రత్తవహించాలి. పందులజ్వరం అతి శీఘ్రంగా వ్యాపిస్తుంది, అమితంగా పందులను పొట్టపెట్టుకుంది.

ఒకచోట ఈజ్వరం వ్యాపించనారంభిస్తే ఆజిల్లా అంతటికీ విస్తరిస్తుంది. జ్వరం వచ్చిన పంది దేహంలో అక్కడక్కడ రక్తం కారడం జరుగుతుంది. ఈ జ్వరం వచ్చిన పందులలో ఒక్కటి బ్రతకడం కూడా కష్టమే.

వ్యాధిసోకిన పందులను ఆరోగ్యమైన వాటినుండి దూరంచేసి, పందులుండే కొట్టాన్ని, అవి తిరుగాడే ప్రాంతాలను, వదయిన క్రిమి సంహారక మందు చల్లి శుభ్రంచేయాలి. ఆరోగ్యంగా వున్న పందులన్నిటికి 'వ్యాక్సినేషన్' వేయించాలి ఈ చర్యలు తీసుకుంటే పందుల జ్వరం అరికట్టబడుతుంది.

వెల్లుల్లి నాటే పద్ధతి

వెల్లుల్లిని నాటడంలో - వెల్లుల్లి (తెల్లగడ్డ) యొక్క పాయలను నాగటి చాళ్ళలో విత్తడమే మంచిపద్ధతి. ఈ పద్ధతిని 'కేరా' పద్ధతి అంటారు. ఈ పద్ధతిని అనుసరిస్తే రాబడి హెచ్చుతుంది.

పంజాబు రాష్ట్రమందలి లూధియానాలోని వ్యవసాయ కళాశాల వారు వివిధరకాలలో వెల్లుల్లిని నాటి చూచి, అన్నిటికన్న మిన్నయైనది కేరా పద్ధతియేఅని తెలుసుకున్నారు.

కేరాపద్ధతిని వెల్లుల్లిని విత్తగా-వెల్లల్లే పద్ధతులున్నా హెక్టారుకు రూ 275 అధికాదాయం వచ్చింది; నేలను కొద్దిగా తవ్వి విత్తినప్పటికన్న హెక్టారుకు 150/- రూపాయలు ఎక్కువగా రాబడివచ్చింది.

పొగాకుపైరుకు ఎరువువేసే పద్ధతులు

హుక్కాపొగాకునూ, నమిలేపొగాకునూ పైరుచేస్తున్న రైతులు-ఆయా పొగాకు పైరులకు తాము వేయదలచుకున్న నత్రజని ఎరువునంతటినీ ఒకసారిగా వేయడం లాభదాయకము. నారు నాటడానికిముందుగా నాగలి చాళ్ళలో ఎరువువేయాలి. ఇందువలన మంచి నాణ్యతకలిగిన ఆకులు ఎక్కువగా పెరుగుతాయి.

బీహార్‌లోని పూసా యందలి "హుక్కా చూయింగ్ టుబాకో" పరిశోధన కేంద్రంవారు పై విషయాలను కనుగొన్నారు.

మామూలుగానయితే నారు నాటడానికి ముందు సగంఎరువునూ, నాటిన నెలతర్వాత మిగతాఎరువునూ వేస్తారు కాని ఎరువునంతటినీ ఒక్కసారిగా వేసిన, 10శాతం ఎక్కువగా 'క్యూర్డు' పొగాకూ, 80 శాతంఎక్కువ మొదటి రకపు పొగాకూ-లభిస్తుంది.

విడుదలైన అతివాద కమ్యూనిస్టు నాయకుని అరెస్టు

వార్ధా, ఏప్రిల్ 14

అతివాద కమ్యూనిస్టు నాయకుడయిన శ్రీరామచంద్ర ఘూంగారేను గతవారము హైకోర్టు ఆజ్ఞననుసరించి విడుదలచేశారు. నిన్న ఉదయం మళ్ళీ అతణ్ని భారత రక్షణ నిబంధనల క్రింద ఇక్కడికి 151 మైళ్ళ దూరాన ఉన్న గోండియాలో అరెస్టు చేశారు.

ఇరు వర్గాల ఘర్షణలో ఇరువురి మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 14

శ్రీకాకుళంజిల్లా గారగ్రామంలో నిన్న ఇరువర్గాల మధ్య ఘర్షణజరిగి ఇరువురు చనిపోయారు. పన్నెండుమంది గాయపడినారు. గాయపడిన వారు చికిత్సకై ఆస్పత్రిలో చేర్చబడినారు.

హైదరాబాదునగరంలో బక్రీద్

హైదరాబాద్, ఏప్రిల్ 14

ఈదుల్ జుహా సందర్భముగా నిన్న నగరంలో వివిధ మసీదులలో వేలాది ముస్లింలు ప్రార్థనజరిపారు. ముస్లింలు ఇతర మతాల మిత్రులతో శుభాభివందనల తెలుపుకున్నారు.

కల్వ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్

ఫోన్. నెం. 42262

14-4-1965

	రు. న.	రు. న.
తెల్లజొన్నలు	68--000	78--00
చట్టి జొన్నలు	64--00	66--00
పచ్చజొన్నలు	58-50	59-00
మొక్కజొన్నలు		46-00
పసుపు	116---00	117-00
కందులు పెద్దవి	85--00	95--00
" యెర్రవి	77--75	80--00
పెసలు	87--00	92--00
మినుములు	61--00	67--50
శనగలు	118-00	120-00
ఉలవలు	53-00	54--00
తెల్లము	82--00	52--00
మిర్చి	150--00	195-00
ఆముదాలు	75--00	75-00
చింతపండు	180--00	172-00
ఉల్లిగడ్డ	8--00	11--50
బస్సీగోధుమలు	130--00	140-00
ఎర్రగోధుమలు	88--00	89--00
మక్కగోధుమలు	95--00	100-00
నువ్వులు	140--00	185-00
కుసుమలు	69--00	70--00
ఆవాలుదొడ్డువి		132-00
పత్తి గింజలు	46--00	48--00
ఇలాతిపల్లు పెద్ద	130-0	138-00
పెద్దకందిపప్పు	115-00	120-00
చిన్న కందిపప్పు	105--00	107-00
మినుపపప్పు	85--00	89-00
పెసరపప్పు	115--00	125-00
సెనగపప్పు	145--00	148-00
పిరిపెసరపప్పు	105-00	107-00
ధనియాలు	150--00	165-00
మెంతులు		66--00
ఎల్లిగడ్డ	50--00	88--000
పల్లినూనె		22--75
సన్న ఆవాలు	165--00	
చట్టి జొన్నలు	57--00	59--00
ఎర్ర జొన్నలు		89--00
మక్క జొన్నలు	48-00	50--00
లాతిపల్లు చి.	70_ 0)	100--00
తవుడు	24--75	
నోమ	70--00	80--00
ఉలవలు	49--00	50--00
తైదలు	60-00	64--00
పల్లికాయలు	90-00	95--00
అనుములు	68--00	
కల్నిపిలు తెల్లవి	26--00	68--00
ఆముదాలు		75--50
వేరుశనగపిండి		35--50
యెరండి పిండి		20--25
మొత్తులు		68--70

"లోభికి నానా విధాల నష్టం"

హైదరాబాదు, ఏప్రిల్ 14

లోభికి నానా విధాల నష్టమనే సామెత ప్రకారం ఈమధ్య ప్రభుత్వ శాఖలలో కూడ కొన్ని సంఘటనలు జరుగుతున్నవి. రాష్ట్ర ప్రభుత్వము ఒకటి ట్రైన్ ఎన్సిలరు పైపులకు ఒకదేశానికి కొనుగోలు ఆర్డరుఇవ్వగా ఏక్సైజ్ సుంకం క్రింద అదనముగా 18 వేల రూపాయలు చెల్లించవలసి వచ్చినది. ఈ డబ్బు దక్కించుకోవలెనని పైశాఖవారు బొంబాయికస్టమ్స్ అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుతుండగా సకాలంలో సరుకులు తీసుకొననందుకు డెమరేజ్‌గా 28 వేల రూపాయలు చెల్లించవలసి వచ్చింది.

ఇంతా జరిగితే అసలు ఆ 18 వేల రూపాయలు ఎక్సైజ్ సుంకం చెల్లించడము తప్పిందో లేదో కూడా తెలియదు.

12వ సంయుక్త వారం

తా: ఎస్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజవాలి, రాజశ్రీ.

బసంత్ హైదరాబాద్ — సెలెక్టు లోలారం

ఆటలు: 2-30, 6-00, 9-30

10వ సంయుక్త వారం

జోహార్ ఫిలిమ్స్ వారి:

జోహార్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, ఐ.యస్. జోహార్, సిమి, సోనియా సహాని.

దర్శకత్వం: ఐ. యస్. జోహార్

రాయల్ - హైదరాబాద్

అంజలి - సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్-లలిత.

6వ సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్:

చిత్రలేఖ

(ఈస్టుమన్ కలర్)

తా: అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, మినోముంతాజ్, మహమూద్, నూతన తారతోరణా.

దర్శకత్వం: కేదార్ శర్మ. సంగీతం: రోషన్.

నారంగ్ హైదరాబాదు — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

నేడే చూడండి!

మాధవి పిక్చర్స్

పాండవ వనవాసము

దర్శకత్వం: K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సాగర్ - హైదరాబాద్ ప్రతిరోజు 3 ఆటలు: — ప్యారడైజ్ - సికింద్రాబాద్ ప్రతిరోజు 2 ఆటలు:

—వాణి రిలీజ్.

నేడే చూడండి!

రాజరాజేశ్వరి ఫిలిమ్ కంపెనీ వారి:

చదువుకున్న భార్య

దర్శకత్వం: కె. వి. నాగభూషణం

సంగీతం: అశ్వద్ధామ

తా: కాంతారావు, కృష్ణకుమారి, జగ్గయ్య, వాసంతి, నాగయ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, చలం, శారద, పేకేటి శివరాం.

ప్రభాత్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

మరియు రాజరాజేశ్వరి వరంగల్ — వెంకటలక్ష్మి ఖమ్మంమెట్ — రోజ్ టాకీస్ కరీంనగర్

కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం
సికింద్రాబాద్ నెం. 1445 తేది: 12-4-65

బహిరంగ ప్రకటన

రాష్ట్రీ గామాల మినహాయించి సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని అన్ని భవనాలు స్థలముల యొక్క వార్షిక కిరాయి విలువయొక్క కొత్త అసెస్‌మెంటు జాబితా తయారు చేయబడినది కంటోన్మెంట్ చట్టం 67 సెక్షన్ నిబంధనల ననుసరించి ఇది మూలమున ప్రజలకు తెల్పనైనది. ఈ కొత్త అసెస్‌మెంట్ జాబితా 1-4-1965 నుండి అమలు జరుపబడింది.

2. అట్టి జాబితాను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో 12-4-65 నుండి 12-5-65 మధ్య పనిరోజులలో ఉ॥ 10-00 నుండి 4-0 గం॥ వ్యక్తి అయిన యజమాని కౌలుదారు స్వాధీనపుదారు జాబితాలో చేర్చబడిన అసెస్‌మెంట్‌కు సంబంధించినవారు తనిఖీ చేసుకోవచ్చును.

3. పైన పేర్కొన్న అసెస్‌మెంటు జాబితాలోని చేర్చబడిన అసెస్‌మెంట్ల విలువల పరిశీలనల 12-5-1965 తరువాత ప్రారంభించబడుననియు అన్ని విషయములలో మొదటి పర్యాయం అసెస్‌మెంటు వేసిన లేక హెచ్చించబడిన అట్టి దానికి సంబంధించిన యజమాని, కౌలుదారు స్వాధీనదారు లిఖితపూర్వకమైన నోటీసు యివ్వవచ్చునని కూడా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు 1924 కంటోన్మెంట్ల చట్టం 68 సెక్షన్ నిబంధనల ప్రకారం ప్రజలకు తెల్పనైనది.

4 విలువకట్టుట లేక అసెస్‌మెంటు వేయుటకు ఏ విధమైన ఆక్షేపణలున్నను కంటోన్మెంటు బోర్డుకు 12-6-65 సా॥ 4-30 లోపున అందజేయుచు అట్టి విలువ కట్టుట, అసెస్‌మెంటు చేయుటలో ఏ విధంగా వివాదవంతమైనది పేర్కొనవలెను. పైన పేర్కొన్న తేదీ తరువాత వచ్చే అభ్యంతరములు పరిశీలించబడవు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సికింద్రాబాద్ కంటోన్మెంట్
(ఎస్. ఎస్. అహ్మబుబాలియా)

సెంట్రల్ రైల్వే - టెండర్ నోటీస్

ఈక్రింద పనులకై 4-5-1965 వరకు 1-00 గం. వరకు వర్సంటేజ్ ప్రాతిపదికమీద నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

	చెల్లించవలసిన డిపాజిట్ అంచనా ఖరీదు	సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు చేయవలసిన పైకం	పనిపూర్తి సినశాలం
1. కాజీపేట - గూడ్సు యార్డు రిమోడలింగ్ - 6 S.W. క్యాబిన్లు మరియు మూడు గ్రౌండ్ ఫ్రేములు నెం. జి.ఎం (డబ్ల్యు) ఇలిఆర్ /7551 నిర్మాణం.	రు. 2,40,000/-	రు. 1,200/-	రు. 4,800/-	4 నెలలు

మిగతా వివరములు రు. 2/- విలువచేసే టెండరు ఫారములు డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చు.

నేడే చూడండి!

దీపక్: హైదరాబాద్ * అజంతా: సికిందరాబాద్ * * *
బాబూ మూవీస్
తేనె మనసులు
(ఈస్ట్‌మన్‌కలర్-చిత్రం)
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు *
నిర్మాత: C. సుందరం *
సంగీతం: K.V. మహాదేవన్
శోభితం:

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్-వరంగల్ పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

పంకాలు

అధునాతనమైన క్యాలీస్, టేబుల్ పంకాలు ఇప్పుడే వచ్చినవి: సంప్రదించండి:

పుష్ప ట్రేడింగ్ కంపెనీ
రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్.

కాశ్మీర్ వార్తాలేఖ:

దర్శనీయమైన అభివృద్ధి కేంద్రం కాశ్మీర్

శ్రీనగర్, ఏప్రిల్ 14

సహజ సౌందర్యంతో విలసిల్లే కాశ్మీరులోయ, వసంత ఋతు ఆగమనంతో, విమాన్న శోభతో విరాజిల్లుతున్నది. ఈ ప్రకృతి శోభను తిలకించడానికి వినోద యాత్రికులు విశేషంగా వస్తారు. ఇప్పటి సూచనలనుబట్టి లోగడ కంటె చాల హెచ్చుమంది కాశ్మీరు లోయను సందర్శించడానికి ప్రయాణపు ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. అక్కడి హోటళ్ళు ఫలహారశాలలు వ్యాపార కేంద్రాలూ, నావ గృహాలు, రమణీయ స్థలాలు, వినోద యాత్రికులకు స్వాగతం పలకడానికి సర్వసిద్ధంగా వున్నాయి.

శ్రీనగర్‌లోనూ, మరికొన్ని చోట్ల యాత్రికులను ఆకర్షించడానికి తీర్చిదిద్దబడ్డాయి. శ్రీనగర్, గుల్మార్గు పహల్‌గామ్‌లలో బహిరంగ చలనచిత్ర ప్రదర్శన మంటపాలు నిర్మించబడ్డాయి. ప్రసిద్ధి చెందిన డాల్ సరస్సులో, నావలో ఒక ఫలహారశాల, నృత్యమందిరం నిర్మించారు, ఈబుతువు పొడుగునా శ్రీనగర్ నుంచి సుందర స్థలాలకు యాత్రికుల రాకపోకల నిమిత్తము రాష్ట్ర రవాణా శాఖ చక్కని ఏర్పాట్లు చేసింది. పెరుగుతూన్న విమాన ప్రయాణికుల రద్దీని తట్టుకోడానికి ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషన్ అదనపు విమాన సర్వీసులను ఏర్పాటు చేసింది. కాశ్మీరు వెళ్ళే యాత్రికులకు రైళ్ళలో చవుకటి కెక్కిట్లు, తదితర సౌకర్యాలను రైల్వేబోర్డు కల్పించింది.

జమ్మూ- కాశ్మీరులను సందర్శించడానికి వచ్చే విదేశ యాత్రికుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. వినోద యాత్రా స్థలాలలో అన్ని రాష్ట్రాల వారూ, అనేక దేశాలవారూ కనిపిస్తారు. తూర్పుఆసియా దేశాలనుంచి యాత్రికులు కొత్తగా వస్తున్నారు. మధ్యప్రాచ్య దేశాలనుంచి విశేష యాత్రికులు రావడము ఈ సంవత్సరపు విశేషము.

సలాల్ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు

ఉత్తర భారతంలో కెల్లా పెద్దదైన సలాల్ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు జమ్మూ కాశ్మీరులో నిర్మాణములో వున్నది. ఆ రాష్ట్రంలో కేంద్రము ఆధ్వర్యాన నిర్మించబడే ప్రాజెక్టులలో అదే మొదటిది. ఆ ప్రాజెక్టుకు 100 మిలియన్‌ల రూపాయలు ఖర్చు కాగలవు.

రష్యన్ ప్రవీణుల జట్టు సలాల్‌కు వెళ్ళి అక్కడి స్థలాన్ని పరిశీలించి వచ్చారు. ఆ ప్రాజెక్టు సాంకేతిక అవసరాలను గురించి వారు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. 1967 ఆఖరుకు ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రారంభమౌతుంది. లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగల సామర్థ్యంగల యంత్రాలు అమర్చబడతాయి. జమ్మూ కాశ్మీరు రాష్ట్రంలో వాడకానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం యిప్పుడు పంజాబు ప్రభుత్వంనుంచి విద్యుచ్ఛక్తిని కొనుక్కొంటున్నది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, తన అవసరాలు తీరగా, పంజాబు, హిమాచలప్రదేశ్‌లకు యీ రాష్ట్ర విద్యుచ్ఛక్తిని సప్లయి చేయగలుగుతుంది.

సారా ఉత్పత్తి కేంద్రం

కాశ్మీరు లోయలో ఆధునిక పద్ధతులలో రా కాఉత్పత్తి చేసే కేంద్రాన్ని నెలకొల్పే నిమిత్తము అమెరికా, చెకోస్లవాకియాలకు చెందిన ప్రవీణులు రాష్ట్ర ప్రభుత్వముతో చర్చలు ముగించారు. సమగ్రమైన ప్రాజెక్టు నివేదిక అందిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వము అంతిమ నిర్ణయము చేస్తుంది.

ట్రంకు టెలిఫోను సర్వీసు

శ్రీనగర్, ఢిల్లీల మధ్య చందా దారులు నేరుగా డయల్ చేసుకునే ట్రంకు టెలిఫోను సర్వీసు వచ్చే శీతాకాలములోగా ప్రవేశపెడతారు. శ్రీనగర్‌ను మరికొన్ని కేంద్రాలతో కలుపుతూ ఈమాదిరి సర్వీసు అమలు పరచనున్నారు. శ్రీనగర్ టెలిఫోన్స్ ఎక్స్ఛేంజి క్రింద 1800 లైనులను ఏర్పాటుచేసి స్థానిక ప్రజలకు టెలిఫోను సౌకర్యాలు విస్తరింప చేయనున్నారు. మరో 1200 లైనులు ఏర్పాటు చేయడానికి పరికరాల కోసం బెంగుళూరులోని ఫ్యాక్టరీకి ఆర్డర్లు పంపారు.

లడక్ అభివృద్ధి

లడక్‌లో విద్యుచ్ఛక్తి, ఇరిగేషను, విద్యా సౌకర్యాలను విస్తరింప చేయడానికి లడక్ అభివృద్ధి సంఘము నిర్ణయించింది. ఆ రాష్ట్ర ప్రభుత్వములోని లడక్ వ్యవహారాల స్టేటుమంత్రి శ్రీ కుషక్ బాకులా ఆ సంఘానికి అధ్యక్షులు. క్రిందటి సంవత్సరము ఈ అభివృద్ధి కృషికి రూ. 28 లక్షలు ఖర్చు పెట్టారు.

నేడే సా॥ 3-30కు గొప్ప విడుదల

"ఆయా తూఫాన్" నిర్మాతలు సమర్పించుచున్న మహోజ్వల పౌరాణిక గాథా చిత్రం.

పంచరంగులలో రామాయణ గాథ వినోదవంతంగా చిత్రీకరించబడింది.

ఆర్. ఎమ్. ఆర్ట్ ప్రొడక్షన్స్:

శ్రీరామ్ భరత్ మిలన్

(ఈస్ట్‌మన్ కలర్)

తా: పృథ్వీరాజ్, నిరూపరాయ్, మహీపాల్, రాజ్‌కుమార్, బి. ఎమ్. వ్యాస్, నిరంజన్ శర్మ, అనితాగుహ.

దర్శకత్వం: మణిభాయ్ వ్యాస్. సంగీతం: శివరామ్. పాటలు: ప్రదీప్.

అశోక్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 8-30, 6-30, 9-30
రేపటి నుండి: మనోహర్ - సికింద్రాబాద్
-లగన్ పిక్చర్స్ లిమిటెడ్.

శ్రీరామకల్యాణ ఉత్సవము

కోయిలకొండ, ఏప్రిల్ 14

మహబూబునగరం తాలూకా కోయిలకొండ గ్రామ సమీపమందున్న రామకొండ అను పర్వతముపైగల రామాలయములో శ్రీరామనవమి సందర్భమున ఈనెల 10 వ తేదీన శ్రీరామకల్యాణఉత్సవము అతివైభవంగా జరుపబడినది. మహబూబునగరము జిల్లా పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ రాజేశ్వరరెడ్డిగారు ఉత్సవ నిర్వాహకులుగా ఉండి దంపతీయుక్తముగా సీతారాముల కల్యాణము గావించారు. ఈ ఉత్సవములో అధ్యక్షులుగా పల్లెర జానకిరామశర్మగారు శ్రీలక్ష్మణాచార్యులు ధర్మకర్తలుగా వ్యవహరించారు. ఉదయము 8 గంటల నుండి 10 గంటల వరకు స్వస్తి పుణ్యాహవాచనము మాతృకాపూజనవగ్రహామఖము జరుపబడి 11 గంటలనుండి 12 గంటల వరకు సీతారాముల కల్యాణోత్సవము జరిగినది. భోజనానంతరము సాయంకాలం నాలుగుగంటలకు సాహిత్యగోష్ఠి జరిగినది. పరిసర గ్రామీణ కవులు పాల్గొన్నారు. అనంతయ్య అను హాస్యకవి బ్రాహ్మణజాతి యొక్క పోకడలను వారి వేదపఠనమును గూర్చి హాస్య ధోరణిలో ప్రదర్శించగా ప్రేక్షకులంతా నవ్వారు. తర్వాత మహబూబునగరం రామభక్త సమాజ నిర్వాహకులు పి. కొండారెడ్డిగారు భక్తి ప్రాధాన్యత గూర్చి ప్రసంగించారు. సమితి అధ్యక్షులు శ్రీ రాజేశ్వరరెడ్డిగారు కృతజ్ఞతలు తెలిపారు. రాత్రి 8 గంటలకు విసర్జనోత్సవము జరిగినది. ఈ రామకొండ ఎత్తైన పర్వత ప్రాంతం ఆదివారము అనూహ్యవచ్చినయడల పరిసర గ్రామ ప్రజలు ఈ పర్వతముపైగల నీటి గుండములో స్నానము చేసి స్వామివారి దర్శనము చేస్తారని తెలిసినది. ప్రకృతిరమణీయమైన ఈ అరణ్య ప్రదేశములో ఋషిసంచారము కలదని ప్రతీతిగలదు.

కేంద్రాన్ని నెలకొల్పే నిమిత్తము అమెరికా, చెకోస్లవాకియాలకు చెందిన ప్రవీణులు రాష్ట్ర ప్రభుత్వముతో చర్చలు ముగించారు. సమగ్రమైన ప్రాజెక్టు నివేదిక అందిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వము అంతిమ నిర్ణయము చేస్తుంది.

ట్రంకు టెలిఫోను సర్వీసు

శ్రీనగర్, ఢిల్లీల మధ్య చందాదారులు నేరుగా డయల్ చేసుకునే ట్రంకు టెలిఫోను సర్వీసు వచ్చే శీతాకాలములోగా ప్రవేశపెడతారు. శ్రీనగర్‌ను మరికొన్ని కేంద్రాలతో కలుపుతూ ఈమాదిరి సర్వీసు అమలు పరచనున్నారు. శ్రీనగర్ టెలిఫోన్స్ ఎక్స్ఛేంజి క్రింద 1800 లైనులను ఏర్పాటుచేసి స్థానిక ప్రజలకు టెలిఫోను సౌకర్యాలు విస్తరింప చేయనున్నారు. మరో 1200 లైనులు ఏర్పాటు చేయడానికి పరికరాల కోసం బెంగుళూరులోని ఫ్యాక్టరీకి ఆర్డర్లు పంపారు.

లడక్ అభివృద్ధి

లడక్‌లో విద్యుచ్ఛక్తి, ఇరిగేషను, విద్యా సౌకర్యాలను విస్తరింప చేయడానికి లడక్ అభివృద్ధి సంఘము నిర్ణయించింది. ఆ రాష్ట్ర ప్రభుత్వములోని లడక్ వ్యవహారాల స్టేటుమంత్రి శ్రీ కుషక్ బాకులా ఆ సంఘానికి అధ్యక్షులు. క్రిందటి సంవత్సరము ఈ అభివృద్ధి కృషికి రూ. 28 లక్షలు ఖర్చు పెట్టారు.

శ్రీ శివబాలయోగీంద్రులు



నగరానికి 16 వ తేదీన ఆగమనం- సిద్దంబర్ బజారు మార్వాడీ సత్రంలో రెండు దినాలు ఉదయం 9 నుండి 1 గంట, సాయింత్రం 4 నుండి 8 వరకు భక్తులకు దర్శనం.

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి
మహబూబ్ నగర్

ఆంధ్రప్రదేశ్ మహబూబ్‌నగర్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్‌లో దిగువ పదవులకు దరఖాస్తులు కోరబడుచున్నవి:-

	పదవుల సంఖ్య
(1) సూపర్ వైజర్స్-	5
(2) క్లర్క్-కమ్-టైపిస్టు-	1
(3) అకౌంటెంట్-	1

యోగ్యతలు:

వర్గం నెం. 1.

(ఎ) మెట్రిక్యులేషన్ లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసయివుండాలి.

(బి) హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ లేక రాష్ట్రంలోని పట్టణములలో గల సంస్థలలో కోఆపరేటివ్ శిక్షణపొంది యుండవలెను.

(సి) ఇందుకు సంబంధించిన నిర్ణీత సెక్యూరిటీలు, చెల్లించవలెను.

వర్గం నెం. 2.

(ఎ) మెట్రిక్యులేషన్ లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండాలి.

(బి) ప్రభుత్వంచే నిర్వహించే టైప్‌రైటింగ్ పరీక్ష ప్యాసవలెను.

(సి) ఆఫీసు పనిలో అనుభవం.

వర్గం నెం. 3.

(ఎ) కోఆపరేటివ్ సంస్థల అకౌంట్ల నిర్వహణలో అనుభవం.

(బి) 1 వ వర్గంలో నిర్ణయించిన ఇతర అన్ని యోగ్యతలు.

స్కేల్స్:

1 & 2 వర్గములకు రు. 80-150.
3 వర్గమునకు రు. 110-180.

దరఖాస్తులు 25-4-65 లోపు యీ కార్యాలయమునకు అందజేయవలెను.

వి. వెంకటరామారెడ్డి
అధ్యక్షుడు.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
డ్రెయినేజి డివిజన్
టెండర్ నోటీసు

1. నౌబత్‌పహాడ్‌పై నీటిసప్లయి అభివృద్ధిపనులనిమిత్తం ఈ దిగువ జి. ఐ. సి. ఐ. స్లంజు- పంపు సెట్లు సప్లయికి డెలివరీకిగాను నిర్ణీతఫారంపై చలాన్‌తో సహా ప్రత్యేక సీల్డుటెండర్లు 22-4-1965 నాటి సాయింత్రం 4-0 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయింత్రం 4-30 కు తెరవబడుదాయి. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పేరిట పద్దుకు హైద్రాబాద్ పత్తర్‌గట్టిలోని స్టేట్ బ్యాంకు బ్రాంచిలో ధరావతు డబ్బు చెల్లించి చలాన్ టెండర్‌తోపాటు జతపరచవలెను.

2. టెండరు ఫారాలకై దరఖాస్తులు 17-4-1965 వరకు తీసుకోబడును. ఈ దిగువ సంతకంచేసిన వారి కార్యాలయంలో 12-4-1965 నుండి 21-4-65 వరకు టెండరుఫారాలకై చెల్లించవలసిన నగదుచెల్లించి చలాన్ చూపితే టెండరుఫారాలు లభిస్తాయి. ఈ డబ్బు కూడా ఎం. సి. హెచ్. కమిషనర్ పేరిట పద్దుకు పత్తర్‌గట్టిలోని స్టేట్ బ్యాంకు శాఖలో చెల్లించాలి.

3. కారణముండ చూపకయే ఏ టెండరును గాని లేదా అన్ని టెండర్లను గాని ఆమోదించుటకు లేదా నిరాకరించుటకు స్థాయీసంఘానికి హక్కు కలదు.

4. ఈ దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి ఇతరవివరాలు పొందవచ్చును.

వివరము	ధరావతు పైకము	టెండరు వెల	సప్లయి వ్యవధి
1. 10 హార్స్‌పవర్ మల్టి స్టేజ్ సెంట్రిఫ్యూగల్ పంపు సెట్ల సప్లయి, డెలివరీ.	రు. 200	రు. 2	ఒక నెల
2. 8 అంగుళాల వ్యాసంగల జి. ఐ. పైపులు, జి.ఐ స్పెషల్ వగైరా సప్లయి, డెలివరీ.	రు. 260	రు. 2	ఒక నెల

(సం) వి. వెంకటరత్నం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
డ్రెయినేజ్ డివిజన్, ఎం. సి. హెచ్.

లక్డీకాపూల్,
హైద్రాబాద్-4.వి.

రేపే సా॥ 2-30 కు మ్యాట్నీతో గొప్ప విడుదల

విశ్వశాంతి వారి మారని మనసులు
దర్శకత్వం: శ్రీధర్ * నిర్మాత: విశ్వేశ్వరరావు B.Sc.
తారాగణం: కల్యాణ్‌కుమార్, దేవిక, నంబియార్.

రాజమహల్ & రీగల్
ముషీరాబాద్, (హైద్రాబాద్) పైగాబాద్, (హైద్రాబాద్)
ప్రతిరోజు 3 ఆటలు: 2.30, 6.00, 9.30.

—వాణీ రిలీజ్.

ఉత్తర వీట్నాం రాడార్ స్థావరాలపై అమెరికన్ విమాన దాడులు

సైగాన్, ఏప్రిల్ 14

రెండు రోజులపాటు స్తబ్ధత వ్యాపించిన తర్వాత మళ్ళీ అమెరికన్-దక్షిణ వియత్నాం విమానాలు ఉత్తర వియత్నాంలోకి చొచ్చుకపోయి రాడార్ స్థావరాలను ధ్వంసంచేసి, ముఖ్యమైన రోడ్డును-రైలుబ్రిడ్జినికూలద్రోశాయి.

ఈ పర్యాయం అటువయిపునుండి మిగ్ ఫయిటర్ విమానాలు ఎదురొక్కలేదు. కాని చిన్న యెత్తునుండి భారీ యెత్తున విమానాలపై కాల్పులు జరిగాయి. అయినా విమానాలన్నీ తమ స్థావరాలకు సురక్షితంగా చేరుకున్నాయి.

15 అమెరికన్ సూపర్ సానిక్ బాంబర్ల వెంట 25 సూపర్ సాబ్రెవుడో ఫయిటర్స్ పాల్గొన్నాయి. ఉత్తర వీట్నాం తీరానికి ఉత్తరంగా వున్న కొలోరగ్గిరి రాడార్ స్థావరాలపై, హోమిట్ ద్వీపం పైని రాడార్ స్థావరాలపై ఈ దాడులు జరిగాయి.

ఈదాడులు విజయవంతంగా జరిగాయని. దాడిజరిపిన విమానాలు తమ లక్ష్యంపైన దాదాపు 15 నిమిషాల వరకు నిలుచుని దాడి చేస్తూ రాకెట్ నాప్లామ్ బాంబులు ప్రయోగించాయని అమెరికా ప్రతినిధి ఒకరు చెబుతున్నారు.

ఉత్తరవీట్నాం విజ్ఞప్తి

హాంగ్ కాంగ్, ఏప్రిల్ 14

అమెరికా దురాక్రమణకు వ్యతిరేకముగా వియత్నాంప్రజల పోరాటాన్ని బలపర్చవలసిందని నిన్న ఉత్తర వియత్నామ్ జాతీయ అసెంబ్లీ ప్రపంచంలోని అన్ని పార్లమెంటులకు విజ్ఞప్తి పత్రాలను పంపించిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ విజ్ఞప్తిని అసెంబ్లీ ఇటీవలిసమావేశంలో ఆమోదించిందని హనోయ్ నుండి ఈ వార్తాసంస్థ ప్రకటిస్తూవుంది.

'వియత్నాం ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని న్యాయపూర్వకంగా రక్షించుకోడానికి తమ సార్వభౌమికత్వాన్ని ఐక్యతను విట్నాం ప్రాంతీయ సమైక్యతను కాపాడడానికి దృఢసంకల్పంతో వున్నారు' అనిఈవిజ్ఞప్తి వాదిస్తూవుంది.

వియత్నాం ప్రశ్నను పరిష్కరించుకోడానికి ఉత్తర వియత్నాం చాదనను అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందని, దక్షిణ విట్నాంనుండి అమెరికన్ దళాల్ని ఉపసంహరి చవలసిందని, జెనీవా ఒప్పందాన్ని అమలుపరచి అమెరికా స్థావరాలను ఎత్తివేయాలని ఉత్తర-దక్షిణవిట్నాం ఐక్యత బాహ్య శక్తుల ప్రభావంలేకుండా కాపాడబడాలని ఈ విజ్ఞప్తి వివరిస్తూవుంది.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad (A.P.)